

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 10-8-2025 పేజీలు: 17





## ఆదివాసీల అభివృద్ధితోనే

# రాష్ట్రాభివృద్ధి

- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన



**పాడేరు, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని అల్లూరి జిల్లా వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్య మంత్రి శనివారం దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ (తరువాయి 2వ పేజీలో)

## రాష్ట్రంలో క్షీణించిన

# శాంతి భద్రతలు

- స్తంభించిన వ్యవస్థలు
- కనుమరుగైన ప్రజాస్వామ్యం
- పులివెందుల జడ్పీ జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార పార్టీ అక్రమాలు
- విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స విమర్శ



**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

రాష్ట్రంలో శాంతిభద్రల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతోందని విధాన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ విమర్శించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీ అడ్డదోవలు తొక్కుతోందని, ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చిన తరువాత ఎన్నికల బూత్‌లను మారుస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల్లో పోలీసులు, కూటమి పాలకులు కుమ్మక్కయ్యారు అని బొత్స అన్నారు. పోలీసుల ప్రోత్సాహంతోనే ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై దాడి జరిగిందని దాడికి గురైన వారిపైన ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను చరపట్టినట్టు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ చిత్తశుద్ధితో ఈ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయని (తరువాయి 2వ పేజీలో)

## రాజకీయాలకు వేదికగా మారిన

# ఏపీఎల్!






- ఏసీఏ-విడిఎసి స్టేడియంకు అపకీర్తి..!
- పూర్తిగా కమర్షియల్ గా మార్చేసిన క్రికెట్ ఆట..!
- కీడలలో పెరిగిన రాజకీయ జోక్యం
- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లో కూటమినేతల హవా
- ఏపీఎల్ సీజన్ 4 కి పొలిటికల్ డ్రామా..!
- మాజీ క్రికెటర్ల ఆచూకీ ఎక్కడ లేదు..!
- అసోసియేషన్ తీరుపై విమర్శలు
- క్రీడలలో రాజకీయాలపై ప్రతిపక్ష పార్టీల ఘాటు విమర్శలు

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ మధురవాడ స్టేడియం వేదికగా జరుగుతున్న ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు రాజకీయాలకు వేదికగా మారాయి.గతంలో వైసీపీ ప్రభుత్వంలో కూడా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పై అనేక ఆరోపణలు వచ్చాయి.అప్పుడే వైసిపి ప్రభుత్వ నేతలు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్లో పరోక్షంగా వేలుపెడుతూ విమర్శలు పాలయ్యారు. నేడు కూటమి ప్రభుత్వం నేతలు అయితే ప్రత్యక్షంగా అసోసియేషన్ లో ఇన్వాల్వ్ అవుతున్నారు. అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులుగా ఇద్దరు ఎంపీలు ఉండటంపై కూడా విమర్శలు వచ్చి పడుతున్నాయి.అసోసియేషన్ ను కూటమినేతలు తమ కనుకూలంగా మార్చుకుంటూ రాజకీయాలు జోప్పించడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. మధురవాడ క్రికెట్ స్టేడియం లో ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్లు అట్టహాసంగా ప్రారంభమైనప్పటికీ అంతా రాజకీయమే నడిచింది. మ్యాచ్ లు ప్రారంభం సందర్భంగా దారిపొడిగిన రాజకీయ నేతల ఫొటోలను పెట్టి హడావిడి చేశారు. తర్వాత ఏమైందో తెలియదు గానీ రాత్రికి రాత్రే ఫ్లెక్సీలను తొలగించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మ్యాచ్ల ప్రారంభోత్సవానికి విశాఖపట్నం లేదా ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయస్థాయిలో క్రికెట్ ఆడి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన క్రికెటర్లను ఆహ్వానించాల్సి ఉంది. కానీ అలా చేయకుండా కేవలం రాజకీయ నేతలను ఎక్కువగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.ఇప్పుడు ఇదే విమర్శలకు తావిచ్చింది.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంత ఎంపీలు అయినప్పటికీ కూడా ఈ కార్యక్రమానికి రాజకీయ నేతలను పిలవడం సరికాదు అంటూ విమర్శలు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను గుర్తించి,వారిని ప్రోత్సహించడమే ఏపీఎల్ ప్రధాన లక్ష్యం,భవిష్యత్తులో ఐపీఎల్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక జట్టు ఉండేలా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కృషి చేస్తోందని (తరువాయి 7వ పేజీలో)

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి








(మొదటి పేజీ తరువాయి)

వేడుకలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం-అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం తనకు సంతోషాన్నిస్తోంది అని చంద్రబాబు చెప్పారు. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నా నని చంద్రబాబు అన్నారు. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నామని గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని చంద్రబాబు చెప్పారు. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం అని సీఎం హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశామని 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టామని చెప్పారు. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారు చేస్తామని, రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగైందని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఇటీవలే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయి, జవాబుదారితనం లేదు, బాధ్యతారహితంగా పాలన సాగుతున్న వైనంపై వివరించాం. వైయస్ఆర్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్టలో జెడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో ఇష్టారాజ్యంగా అధికారపార్టీ వ్యవహరిస్తోందన్న విషయాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్ళామని బొత్స తెలియజేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఈ 14 నెలల్లో జరిగిన ఘటనలపై నివేదికలను ప్రజల ముందు పెట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే ప్రజలే ఎవరి పాలన సజావుగా సాగిందో నిర్ణయిస్తార అని ఆయన అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న భూ దోపిడీపై ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశాం. విశాఖలో ఖరీదైన భూములను ఎలా దోచుకుంటున్నారో ఆ లేఖలో ప్రస్తావించి, దానిపై విచారణ జరపాలని కోరాం. నిత్యం మాపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు, గత ప్రభుత్వంలో దోపిడీ చేశారని మాట్లాడుతున్న కూటమి నేతలు పద్నాలుగు నెలల్లో ఏ ఒక్కటైనా నిరూపించారా? అని ఆయన ప్రశ్నించారు. ఒక ప్రభుత్వ అధికారి ఏకంగా అయిదు కోట్ల రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడ్డారు. ఇలాంటి పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయంటే, యథారాజా... తథాప్రజ... అనే నానుడిని గుర్తు చేస్తున్నాయి అని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు .రాష్ట్రంలో యూరియా కొరతతో అన్నదాతలు రోడ్లెక్కారు. విద్యా, వైద్యాన్ని పూర్తిగా అటకెక్కించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రతిపక్షంగా మా పోరాటం సాగిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఇది ఇలా ఉండగా వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు చంద్రబాబు సీఎంగా ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వమే విచారణ జరిపింది. అనాడు సీబీఐకి ఇవ్వమన్నా అంగీకరించలేదు. వైయస్ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాతే సీబీఐకీ అప్పగించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు అయ్యింది. ఏం చేశారు. రాజకీయంగా ఈ హత్యను వాడుకునేందుకే ప్రయత్నించారు తప్ప, దోషులకు శిక్ష పడేలా చేశారా? అని బొత్స ప్రశ్నించారు.

## దాత శ్రీహరి సహకారంతో గర్భిణీలకు అన్నప్రసాద వితరణ



**గరుగుబిల్లి, ఆగస్టు 9,మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురద వెంకటాపురం (బివిపురం)గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో శనివారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు.పి ఎం ఎస్ ఎం ఎ పథకం కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటారు.తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివ న్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించేందుకు ముందుకు వచ్చారు.ఈమేరకు మండల కేంద్రం లోని శ్రీషిరిడి సాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తు న్న గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్యక్ర మం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ అభినందించారు.

## జిల్లా స్థాయి యోగా పోటీలు



**విజయనగరం టౌన్, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరిగింది. గాయత్రి స్కూల్ తోట పాలెం, విజయనగరంలో ఈ పోటీల్లో సుమారు 100 మంది యోగా క్రీడా కారులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులను వచ్చేనెల 5,6,7 తేదీలలో తాడేపల్లిగూడెంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు అవనాపు విక్రమ్, అల్లూ నరేంద్ర , జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సి.ఎచ్ వేణుగోపాలరావు, యోగ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. సన్యాసిరావు, ఎస్. రవి వర్మ, ఎన్. పైడిరాజు, ఎం. గౌతమి, జి. సంధ్య యోగా శిక్షకుల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**బొబ్బిలి ఆగష్టు 9, మేజర్ న్యూస్:** బొబ్బిలి బ్రహ్మకుమారీస్ రాజయోగ కేంద్రంలో రాఖీ( రక్షా బంధన్ ) పండుగను శనివారం ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంలో బి.కె. రాజేశ్వరి సిస్టర్స్ పరమాత్మ శివబాబా తరపున పవిత్ర పరమాత్మ రాఖీని బ్రహ్మకుమారీస్ కుటుంబ సభ్యులందరికీ కట్టారు.ఈ వేడుకలో బి.కె. కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాఖీ పండుగ సందేశం మరియు పరమశక్తి యొక్క ఆధ్యాత్మిక మర్మాన్ని అందరికీ తెలియజేశారు. పవిత్రత,వ్యసన ముక్తి పట్ల ప్రతిజ్ఞను బి.కె. రాజేశ్వరి సిస్టర్స్ నేతృత్వంలో అందరూ చేశారు.ఈ సందర్భంగా సోదరి రాజేశ్వరి రాఖీ యొక్క నిజమైన అర్థం కేవలం సహోదర ప్రేమ మాత్రమే కాక, ఆత్మీయ సంబంధాలను బలపరిచే పరమాత్మ స్మరణ అని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పవిత్రతను అలవర్చుకోవాలని, చెడు అలవాట్ల నుండి విముక్తి పొంది ఆత్మశక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు, రాజయోగ అభ్యాసం లను నిర్వహించారు. విచ్చేసిన వారందరికీ పరమాత్మ ప్రసాదం మరియు ఆధ్యాత్మిక పుస్తకాలను పంపిణీ చేశారు.




## పొలం బాట పట్టిన కలెక్టర్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** శనివారం చీడికాడ మండలం కోనాం గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పొలం బాట పట్టారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉదయం కోనాం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాల భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి కోనాం గ్రామంలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, సుందరాపు విజయ్ కుమార్, కె.ఎస్. సూర్యనారాయణ రాజుతో కలిసి వరి పొలంలోకి దిగి ఉత్సాహంగా వరి నాట్లు వేశారు. అనంతరం రైతులతో ముచ్చటించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పొలంలోకి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ వ్యవసాయ పద్ధతులు, సమస్యలు, పంటల పరిస్థితులను వివరించారు. కలెక్టర్ వారికి తగిన సలహాలు ఇచ్చి, అవసరమైన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## రైల్వే స్టేషన్ రోడ్డు పనులు ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ప్రజలు, వ్యాపారుల కోరిక మేరకు గత కొంతకాలంగా నిలిచిపోయిన స్టేషన్ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవ తీసుకోవడంతో శనివారం నుండి ప్రారంభమయ్యాయి. జీవీఎంసీ 84 వ వార్డు పరిధిలో ఉన్నటువంటి స్టేషన్ రోడ్డు నిర్మాణం పనులను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ రహదారి ప్రాంతంలో ఉన్న వ్యాపారులంతా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి, మరియు మాదంశెట్టి నీల బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ చేబ్రోలు దుర్గాప్రసాద్, పీలా నాగ శ్రీను, మంగ ఈశ్వర్, దూలం గోపి, మడగల శ్రీను, కోట్ని రాంబాబు, మజ్జి శ్రీనివాసరావు, తలారి ప్రసాద్ స్థానిక వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు కూటమి కార్యకర్తలు నాయకులు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ కార్యాలయంలో రాఖీ పండుగ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో రాఖీ పండు గను ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా బ్రాహ్మకుమారీస్ సభ్యులు మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ కి రాఖీ కట్టి స్వీట్స్ తీనిపించారు. ఈ సందర్భంగా వారికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలి
- గిరిజన సమాజం మన సంస్కృతి
- కలెక్టర్ విజయ కృష్ణన్
- కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు ఎమ్మెల్యేలు





**దేవరాపల్లి, (చీడికాడ), ఆగస్టు 9, మేజర్‌న్యూస్ :** ప్రతి ఆదివాసి బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం చీడికాడ మండలం కోనాం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల భవనంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ గిరిజన సమాజం మన సంస్కృతి, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, వారి సంప్రదాయాలు, ఆచారాలు మనకు గర్వకారణం అని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమాజం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గిరిజనుల జీవన విధానం ప్రకృతితో మమేకమై ఉంటుంది. ఈ విలువైన జీవనశైలిని యువత అర్థం చేసుకోవాలి. గిరిజన కళలు, నృత్యాలను ప్రోత్సహించడం ద్వారా వారి సంస్కృతిని నిలబెట్టాలి అని సూచించారు. వి.మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. విద్య, ఆరోగ్య, ఉపాధి రంగాల్లో గిరిజనుల స్థాయిని పెంచడానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్. ఎన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, వృత్తి పరమైన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఈ దిశగా మరిన్ని హాస్టళ్లు, విద్యా సదుపాయాలు అందిస్తాం అని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే బండారు గిరిజన నృత్యం చేసి సభను అలరించారు. విద్యార్థులు గిరిజన వస్త్రధారణలో వివిధ కళారూపాలను ప్రదర్శించగా, విద్యార్థినీలు సంప్రదాయ సోది చెబుతూ అతిథులను ఆకట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలతో కలిసి ఈనెల 12 , 20 న నిర్వహించు జాతీయ నులి పురుగులు దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి జి. మంగవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, తహసీల్దార్, ఎంపీడీవో వి. హేమసుందరరావు, ఎంఈవోలు కె. బొంజుబాబు, బి.వి. రమణ, స్థానిక హెచ్ఎం యు.వి. రమణమూర్తి, రిటైర్డ్ హెచ్ఎం చలుగు జగన్నాథం నాయుడు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నకు రాఖీ కట్టిన ఓంశాంతి బ్రహ్మకుమారిస్



**నర్సీపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుశనివారం సాయంత్రం స్పీకర్ నివాసంలో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు లక్ష్మి, కృష్ణవేణి లు సాంప్రదాయ పద్ధతిలో స్పీకర్ అయ్యన్న క రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర సోదరీమణుల బంధం మరింత బలపడాలని, సమాజంలో ప్రేమ, ఐకమత్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ అనుబంధాలను, విలువలను, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పర్వదినమని స్పీకర్ అన్నారు.

## సమావేశంలో ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అచ్చుతాపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ..చీడికాడ మండలం.కోనాం గ్రామం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ కు.. రక్ష బంధన్ సందర్భంగా రాఖీ కట్టిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

# ఆదివాసీలకు అండగా ఉంటాం: మంత్రి కొండపల్లి







**విజయనగరం, ఆగస్టు 09, మేజర్ న్యూస్:** ఆదివాసీలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల అభివృద్ధికి 10 కోట్ల అంచనా వ్యయం తో ప్రతిపాదనలు ఇప్పటికే పంపడం జరిగిందని అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రిని గిరిజన సంప్రదాయాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా విభజన తర్వాత ఐ.టి.డి.ఏ నుంచి మన జిల్లా గిరిజనులకు అందవలసిన సౌకర్యాలను కోల్పోయారని, వాటినన్నిటిని జిల్లాలో ఉన్న 36 గ్రామాలకు సమకూర్చడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఖాళీ గా ఉన్న ఏ.ఎన్.ఎం పోస్టుల భర్తీ కి చర్యలు తీసుకుంటామని, అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెగ్యులర్ గా శాఖద్వారా సమీక్షలు జరిపి గిరిజన సమస్యలను తెలుసుకోవాలని, తద్వారా పరిష్కారానికి కృషి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారికి మంత్రి సూచించారు. సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ గిరిజనుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. గిరిజనుల నుండి ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ లు రావాలని , అపుడే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని తెలిపారు. గిరిజన కలలను, వారసత్వ సంపదను, సంస్కృతిని ముందుకు తీసుకు వెళ్లాలని , అందుకోసం అందరం సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు తుమ్మ అప్పలరాజు, దుక్క సీతారాము, గేదెల లక్ష్మణరావు, నాగమణి, లక్ష్మి నారాయణ తది తరులు గిరిజన సమస్యల పై ప్రసంగించారు. అనంతరం గిరిజన నాయ కులను మంత్ర8 చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయం పై ప్రత్యేకంగా ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస రావు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## దళిత యువకుడుపై భూమన అనుచరుల దాడి హేయమైన చర్య



**నెల్లిమర్ల, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** తిరుపతిలో దళిత యువకుడు పవన్ పై భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో కౌన్సిలర్ కింతాడ కళావతితో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ తిరుపతి సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్ రెడ్డి, అతని స్నేహితులు దళిత యువకుడు పవన్ ని చిత్ర హింసలు పెట్టారని చెప్పారు. పవన్ కుమార్ తీసుకున్న నగదు ఇవ్వలేదని కారణంగా కిడ్నాప్ చేసి లాడ్జిలో బంధించి దుద్దుకర్రలు, ఫైబర్ లాఠీలతో కొడుతూ చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పొడుగు కృష్ణవేణి, దన్నాన గోవింద పాల్గొన్నారు.




## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో గౌరుకు సన్మానం




**బాడంగి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఏపీ ఎరుకుల సేవా సంఘం ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ లు కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ "మన గిరిజనుల చేతివృత్తులన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి. గిరి జిల్లాల అభివృద్ధికి చిన్నచిన్న కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, సబ్సిడీ రుణాలు అందించాలి. ప్రభుత్వ సహకారంతోనే మన గ్రామాల జీవనోపాధి నిలదొక్కుకుంటుంది" అన్నారు దీనికోసం రాష్ట్రమంత్రి జాయింట్ కలెక్టర్ తోడ్పడాలని గౌరు కోరగా మంత్రి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరు స్వగ్రామం ఎరుకులపాక గ్రామాన్ని అన్ని రంగాల్లోన అభివృద్ధి చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నారని అంతేకాకుండా రాష్ట్ర ఎరుకుల సంఘం సభ్యులు అభ్యున్నతికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించినందుకు గాను తనను సన్మానించి నట్లు పాలవలస గౌరు సూర్యప్రతినిధికి తెలిపారు

## 3045 యూనియన్ నూతన కమిటి ఏర్పాటు



**విజయనగరం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** విద్యుత్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సిం గ్ కార్మికులకు సంబంధించిన( ఎ ఈ సి ఈ ఏ )జి- 3045 యూనియన్ విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లా ల ఉమ్మడి కార్మికుల సమావేశం శనివారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రం ఒంటి తాడి ప్రాంతం లో జిల్లా అధ్యక్షులు భి గోవింద రావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా పార్వతి పురంమన్యం జిల్లా కొత్త సర్కిల్ ఏర్పడిన కారణం గా సర్కిల్ నూతన ప్రెసిడెంట్ సెక్రటరీ లను ఎన్నుకోవడం జరిగింది పార్వతి పురం మన్యం జిల్లా3045 యూనియన్ నూతన అధ్యక్షుడి గా ముద్దాల తిరుపతి రావు ను అలాగే కార్యదర్శి గా బంకురు అనిల్ ట్రజరర్ గా దాసరి నీల కంఠం ను ఎన్నుకోవడం జరిగింది అలాగే విజయనగరం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి గా చిన్ని కిరణ్ ను ఎన్నుకోవడం జరిగింది మిగిలిన పాత కమిటీ సభ్యులు మడక సత్యన్నారాయణ గరివిడి సత్యంలకమిటీ అలాగే కొనసాగుతుంది అన్నారు అలాగే రెండు జిల్లాల కి సంబంధించిన కమిటీ మెంబెర్స్ ని విద్యుత్ సబ్ స్టేషన్ తరుపున అలాగే స బ్ డివిజన్ తరుపున నియమించి నట్టు యూనియన్ ప్రెసిడెంట్ గోవింద రావు తెలిపారు ఇప్పటి కె స్టేట్ కమిటీ ఆదేశాను సారం అన్ని జిల్లా ల్లో నూతన కమిటీ లను ఏర్పాటు చేసారు అని ఈ రోజు మా రెండు జిల్లా ల కమిటీ ఏర్పాటు చేసాము అన్నారు ఈ కమిటీల నియామకం ద్వారా భవిష్యత్తు యూనియన్ కార్యక్రమాల ప్రణాళిక ఉంటుంది అని కార్మికుల సమస్యల పరిస్కారం కోసం జిల్లా లో ఈ కమిటీ సభ్యులు పని చేస్తారన్నారు అలాగే కొన్ని పదవులు ఇంకా రెండు జిల్లాల్లో నియామకం పూర్తి చేయ వలసిన అవసరం ఉందని వాటిని కూడా త్వరలో నియమిస్తామన్నారు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

## కాళీకాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పూసపాటి రేగ, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి పాటు శ్రావణ పౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు శనివారం జరిగాయి. కుమిలి పురాతన ద్వాదశ దేవాలయమైన కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి పంచవర్ణాలతో కూడిన శుద్దోదక స్నానాన్ని ప్రధాన అర్చకులు ప్రసాదరావు శనివారం నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలను కూడా నిర్వహించారు. అమ్మవారిని నూతన వస్త్రాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది పుష్పాలతో అలంకరించారు. అమ్మవారికి దేవి ఖడ్గమాలతో పాటు లలిత సహస్రనామాలతో కూడిన కుంకుమార్చనలను నిర్వహించగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదే ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీనివాస పద్మావతి అమ్మవారి లకు హోలియా ప్రసాద్ రావు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి పర్వదినంతో పాటు శ్రీనివాసన్ జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం కావడంతో శ్రీనివాసనికి పంచామృతాలతో కూడిన అభిషేకాలతో పాటు తులసీ వనమాలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కోనాడ పురాతన క్షేత్రమైన కోనాడ క్షేత్రంలో కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రధాన అర్చకులు నాగరాజ్ శర్మ అమ్మవారికి అభిషేకాలతో పాటు రాఖీ పౌర్ణమి విశిష్టతను వివరించారు. పూసపాటి రేగ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక కొంక మార్చనా కార్యక్రమాలను నిర్వహించారు. అదే ప్రాంగణంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో కుంకుమార్చనలతో పాటు దేవి ఖడ్గమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకలో చిన్నారులు



**తెర్లాం ఆగస్టు 9 , మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం మండలం లో పలు గ్రామాల లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సైతం రక్తసంబంధం వెల్లు విరిసెలా తమ అనురాగ ఆప్యాయతలను నెమరువేసుకునీ త మ మైత్రిని గుర్తు చేసుకున్నారు. అన్నా చెళ్ళె ల అనుబంధం.. జన్మ జన్మల పుణ్యఫలం గా అన్నదమ్ములకు అక్కాచెళ్ళులు రాఖీలు కట్టి వారి ఆశీర్వ వచనాలు తీసుకున్నారు. అన్నదమ్ములు ఇచ్చే కానుకలు స్వీకరించి వారిని సంతృప్తి పరచడం విశేషం. అలాగే ఈ రోజు జంధ్యాల పౌర్ణమి హయగ్రీవ జయంతి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించుకున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బేబినాయున



**బాడంగి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయున మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. బాడంగి మండలం ముగద న్యూకోలనీ వద్ద శనివారం పెంట గ్రామం నుండి బైక్ పై వస్తున్న యువకుడు వీరసాగరం గ్రామానికి చెందిన మరో యువకుడు బైక్ పై అదే రహదారిపై అటు వైపు గా వస్తున్నాడు ఆ రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు కు స్వల్పంగా గాయాలయ్యాయి అదే రహదారిపై అదే సమయంలో బొబ్బిలి నుండి వస్తున్న ఎమ్మెల్యే బేబినాయున సంఘటన ను చూసి కారు ఆపి గాయపడిన వారి దగ్గరకు వెళ్లి తాను వచ్చిన కారులోనే బాడంగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారుగాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా వైద్యులకు ఫోన్ చేసి సూచనలను కూడా ఇచ్చారు. స్థానికులు ఎమ్మెల్యే చేసిన సహాయాన్ని అభినందించారు.




## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్,**
**పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పాతపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ఈ రోజు పాతపట్నం మండలం హెడ్ క్వార్టర్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మరియు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ , నరసన్నపేట పాతపట్నం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి గారు,మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు గిరిజన హక్కులను కాలరాసిన ప్రభుత్వాలు చూసామని ఆదివాసుల పక్షాన నిలబడి ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి అధికారులు ఆదివాసి సంఘ నాయకులు, మహిళలు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు హరనాథ్**



**పలాస, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ అన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో శనివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్,ఏఐకేఎంఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దెల రామారావు సంయుక్తంగా సర్ స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 9 నుండి 11 వరకు నిరసనలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుని విజయవంతం చేయాలని కోరారు.స్వాతంత్రాన్ని కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడండి,ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 15 వరకు ఆందోళన చేపట్ట నున్నట్లు తెలిపారు.అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఓట్ల తొలగింపుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.బీహార్ రాష్ట్రంలో 64 లక్షల ఓట్లు తొలగింపుకు శ్రీకారం చుట్టారని అన్నారు.మిషన్ రీడబుల్ ఫార్మాట్లో ఎలక్ట్రానిక్ ఓటర్ లిస్ట్ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్ శంకర్‌ను పరామర్శించిన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో అనారోగ్యం తో బాధపడుతున్న గుడ్ల నాగరాజుని, దేశవానిపేటలో ప్రమాదం లో గాయాలపాలైన గొలివి షణ్ముఖని అలాగే ఇటీవల స్వర్గస్థులైన సర్పంచ్ బురల్లి శంకర్ నాన్న బురల్లి వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఎంపీపీ ఆరంగి మురళీధర్ జడ్పిటిసి చింతు రామారావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గుప్తా, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, తంగుడు జోగారావు, ఎంపీటీసీలు పొట్నూరు సాయిప్రసాద్, వైస్ రాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, పాగోటి భరత్ వార్డు సభ్యులు బంకుపల్లి శర్మ, అందవరపు పాపారావు, మండల యూత్ కార్యదర్శి పొట్నూరు పృథ్వి, పెద్దిరెడ్డి రాము, రావాడ మోహన్, చింతు చిన్నప్పన్న, చింతు నరసింహులు, ముద్దాడ గోవింద తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుకు చర్యలు ...

**మంత్రి అచ్చం నాయుడు...**



**మెలియాపుట్టి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. శనివారం పాతపట్నంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఆదివాసీలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఒక్క ఏడాదిలోనే రూ. వెయ్యి కోట్లను గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. గిరిజన గ్రామాలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది అన్నారు. వైసీపీ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వలేదని అందుకే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందలేదని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో .230 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరందించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన యువత స్వయం ఉపాధి పొందేందుకు అవసరమైన నిధులను మంజూరుచేశామని, గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా మంజూరుచేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారన్నారు. స్త్రీ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఈ నెల 15న ప్రారంభించనున్నామన్నారు. తొలి విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా జిల్లా విభజన చేసిందన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## సోదరుల అనుబంధానికి ప్రతీక రాఖీ

**: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..**



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అన్నా చెల్లెళ్ల అనురాగం, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పూర్ణిమ నిలుస్తుందని సోదర, సోదరీమణుల మధ్య ఈ బంధం మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నానని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. శనివారం నరసన్నపేట పార్టీ కార్యాలయంలో పలువురు అక్క చెల్లెలు వచ్చి యువ నాయకులు కృష్ణ చైతన్యకు రాఖీలు కట్టారు. కృష్ణ చైతన్య అన్నయ్య రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుబెల్లి వెంకట రమణి, జలుమూరు మండల మహిళా అధ్యక్షురాలు తర్ర మాధవి , బుద్దల రేవతి , పొట్నూరు ప్రత్యూష , లోట్ల ఝాన్సీరాణి ఆకాంక్షించారు.

### ఆదివాసి హక్కుల పరిరక్షణ

## కూటమి ప్రభుత్వంతోనే సాకారం..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలులో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు గిరిజన హక్కులను కాలరాసిన ప్రభుత్వాలు చూసామని ఆదివాసుల పక్షాన నిలబడి ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని గిరిజనుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కింజరాపు అచ్చం నాయుడు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కూటమి నాయకులు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

### డోకి కుటుంబాన్ని పరామర్శించిన

## మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీశ్రీశ్రీ శివకేశవ దేవస్థానం ధర్మకర్త, మాజీ వైస్ ఎంపీపీ, డోకి మోహన్ రావు ఇటీవల మరణించడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



# అట్టహాసంగా వీఎంఆర్డీఏ క్రీడా ఉత్సవం





**విశాఖపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. శనివారం పోర్ట్ స్టేడియం వేదికగా జరిగిన క్రీడా ఉత్సవాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , ఎమ్మెల్యే గణబాబు , ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కుమార్తె శ్రీమతి శ్యామల దీపిక, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్, , క్రెడాయ్ పూర్వ అధ్యక్షుడు ధర్మేంద్ర, విశ్వనాద్ స్పోర్ట్స్ క్లబ్ అధినేత బొడ్డేటి కాశీవిశ్వనాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం క్రికెట్ మరియు టగ్ ఆఫ్ వార్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బ్యాటింగ్ చేయగా, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు బౌలింగ్ చేశారు. వీఎంఆర్డీఏ చైర్మన్‌ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్, వీఎంఆర్డీఏ జట్టుగా, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఒక జట్టుగా టగ్ ఆఫ్ వార్ ఆడగా వీఎంఆర్డీఏ జట్టు గెలుపొందింది. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, అభినందనలు తెలిపారు. ఇలాంటి క్రీడా ఉత్సవాలు నిర్వహించటం వల్ల నిత్యం విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కలుగుతోందని, తద్వారా విధి నిర్వహణలో మరింత రెట్టింపు ఉత్సాహంగా పని చేసే అవకాశం ఉంటుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ సెంట్రల్ జైల్లో రాఖీ పండుగ

### ఖైదీలకు రాఖీలు కట్టిన హోంమంత్రి అనిత



**ఆరిలోవ, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** విశాఖ సెంట్రల్ జైల్లో శనివారం రాఖీ పండగ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అనంతరం 30 మంది ఖైదీలకు రాఖీలు కట్టి వారితో ముచ్చటించారు. వచ్చే సంవత్సరానికి జైల్లో కనపడకూడదని, కుటుంబ సభ్యులతో రాఖీలు కట్టించుకోవాలని ఆకాంక్షించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఈజీ మనీకి అలవాటు పడి జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డీఐజీ ఎం.ఆర్ రవి కిరణ్, జైలు పర్యవేక్షణ అధికారి ఎం. మహేష్ బాబు, ఉప పర్యవేక్షణాధికారిలు ఎన్.సాయి ప్రవీణ్ , సిహెచ్. సూర్యకుమార్ జైలార్స్, ఖైదీలు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అక్కయ్యపాలెం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రాఖి పౌర్ణమి సందర్భంగా సీతమ్మపేటలో గల జనసేన పార్టీ నగర కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గారి కి ఆడపడుచులు రాఖిలు కట్టి మిఠాయిలు తినిపించారు, అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా నియోజకవర్గం లో గల ఆడపడుచులకు చీరలు మరియు మిఠాయి లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ బాటలో తను నడుస్తూ ప్రజలకు తనవంతు సహాయం చేస్తున్నాను అని అన్నారు, కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతీ ప్రభుత్వం అని అన్నారు. అలాగే నియోజకవర్గం లో గల ఆడపడుచులకు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సౌత్ నియోజకవర్గం ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, మహిళా కోఆర్డినేటర్ అమరాపు దుర్గ,వార్డ్ ఇంచార్జి లు డా,,మర్రివేముల శ్రీనివాస్, నారా నాగేశ్వరావు, వార్డ్ అధ్యక్షులు శ్రవణ్, గారికిన రవి, వెంకట్ అరుణ్, మరియు జనసైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

## కళా సాహితి ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు నాటిక పోటీలు ప్రారంభం



**భీమునిపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో కళాసాహితి ఆధ్వర్యంలో నాటికలు పోటీలను శనివారం ఉదయం సన్ స్కూల్ డైరెక్టర్ కె. శ్రీనివాస్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అంతరించిపోతున్న నాటికలకి ప్రాణ ప్రతిష్ట చేయడానికి కళాసాహితి చేస్తున్న కృషి గొప్పదని అన్నారు.బహుమతి రాకపోయినా అందరూ పోటీలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి కళాసాహితి అధ్యక్షులు పి.రాజేంద్రప్రసాద్ వర్మ అధ్యక్షత వహిస్తూ 11 పాఠశాలల నుంచి 16 నాటికలు వచ్చాయని 250 మంది పోటీలకు వచ్చారని అన్నారు. పిల్లలని ప్రోత్సాహించడానికి మేమేంటోలు సర్టిఫికెట్స్ ఇస్తున్నామని



అన్నారు.మండల విద్యాశాఖాధికారులు డొకర శ్రీనివాసరావు, ఎమ్. శివ రాణి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మక కళలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. పుసులూరి సూరిబాబు, రేలంగి అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు. బీమిలి రెసిడెన్సియల్ స్కూల్, జివిఎంసి., సీబీఎం., ప్రభుత్వ ఉన్నత పాఠశాల., చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాల బాలికలు నాటికలు ప్రదర్శించారు.

## కృష్ణ యువజన సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ఆరిలోవ, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒమ్మి వెంకటఅప్పారావు, గౌరవ అధ్యక్షులుగా కడుపుట్ల శ్రీనివాసరావు, సలహాదారులుగా ధూళి రఘు, ఉపాధ్యక్షులుగా వేగిరెడ్డి వెంకటనాయుడు, కార్యదర్శులుగా బొట్ట రమణ, హరి, కోశాధికార్లుగా పెసల శ్రీనివాసరావు, ఒమ్మి శ్రీనివాసరావు, ఆర్గనైజర్ సెక్రెటరీగా జోగా వెంకట అప్పారావు, హెడ్ కమిటీగా ఒమ్మి ఈశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని, కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు సలహాలు సూచనలు తీసుకొని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

# దేశభక్తిని చాటేందుకు బృందగాన పోటీలు



**ఆరిలోవ, ఆగస్టు9, మేజర్‌న్యూస్:** ప్రజానాట్యమండలి ఆరిలోవ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విజేత హై స్కూల్ లో దేశభక్తిని చాటుదాం బృందగాన పోటీలు జరిగాయి. ఆరిలోవ ప్రాంతంలో ఉన్న భారతీ స్కూల్, బ్రిలియంట్ స్కూల్, తోటగరువు జడ్పీహెచ్ స్కూల్, శ్రీ విజేత స్కూల్,సెయింట్ ఆన్స్ స్కూల్, క్రిస్టియన్ స్కూల్, అంజన స్కూల్, 8 పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొని దేశభక్తిని ప్రబోధిస్తూ బృందగానాలు ఎంతో చక్కగా ఆలపించారు. ఈ బృందగాన పోటీలకు అన్నమయ్య కళాక్షేత్రం నిర్వాహకులు వై అప్పారావు,భగవాన్ దాస్, న్యాయ నిర్ణయతలగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం చంటి మాట్లాడుతూ దేశభక్తిని చాటుదాం అంటూ బృందగాన పోటీలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఐక్యత భావాన్ని పెంచడం వారిలో ఉండే కళల్ని వెలికి తీయడం నిజమైన దేశభక్తిని చాటడం జిల్లా వ్యాప్తంగా కూడా ఈ పోటీలు నిర్వహించి పిల్లల్లో ఉన్న పాటల పట్ల ఆసక్తిని పెంచడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. బృందగాన పోటీల్లో శ్రీ విజేత స్కూల్ ప్రిన్సిపల్ రేఖ, మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పిల్లల్ని ఎంతో ఉత్సాహ పరిచయం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. ఉమామహేశ్వరరావు యాంకర్‌గా వ్యవహరించారు.

# రాజకీయాలకు వేదికగా మారిన ఏపీఎల్!

(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ ప్రతినిధులు ప్రకటించడం జరిగింది. ఇది సంతోషించే దగ్గర విషయమే. మంచి ఆలోచన, సరైన నిర్ణయమే. కానీ అమలులో మాత్రం పలు లోటుపాట్లు కనిపిస్తున్నట్లు బహిరంగంగా క్రికెట్ అభిమానులు చెప్పుకుంటున్నారు. అసోసియేషన్ లో రాజకీయాల నడుస్తూ ఉండటంతో తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. రాజకీయాలకు ఏపీఎల్ వేదికగా మారడం చర్చనీయాంసముగా మారింది. ఇది ఏపీఎల్ కాదు పిపిఎల్ అని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. పిపిఎల్ అంటే పొలిటికల్ ప్రీమియర్ లీగ్ అని ఇక పిలవొచ్చు అని వ్యగ్యంగా చెబుతున్నారు. స్పోర్ట్స్ ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం సరికాదు అంటున్నారు. ఏసీఏ అసోసియేషన్ లో క్రికెట్ కి సంబంధించి ఒక్కరికి కూడా ప్రాధాన్యత లేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. అంత ఎంపీ,ఎమ్మెల్యేలు రాజకీయ నేతలు అసోసియేషన్ లో హడావుడి చేస్తున్నారని బహిరంగంగా పేర్కొంటున్నారు. వీరిలో ఏ ఒక్కరికి కూడా క్రికెట్ అవగాహన లేదని అంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న క్రికెట్ అసోసియేషన్ పై ఎక్కువగా విమర్శలు వస్తున్నాయని చెబుతున్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి అలాగే జనసేన అదేవిధంగా బిజెపి నాయకులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పై ఎన్నో విమర్శలు చేశారు. మరెన్నో ఆరోపణలను గుప్పించారు. ప్రెస్ మీట్ లు పెట్టి మరి కూడా అప్పటి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులను చెడుగుడు ఆడారు. అసోసియేషన్ లో రాజకీయాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అదే అసోసియేషన్ లో రాజకీయాలు మరింతగా పెరిగాయి. ప్రస్తుతం తో పోల్చి చూస్తే గతంలో ఉన్న అసోసియేషన్ బెటర్ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏపీఎల్ రాజకీయ రంగు పులుముకోవడంతో ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం పై ప్రతిపక్ష నేతలు విరుచుకుపడుతున్నారు. క్రీడలలో రాజకీయాలు ఏంటి అంటూ ప్రశ్నిస్తున్నారు. క్రీడల అసోసియేషన్ లో కూడా రాజకీయాలు చేయడం పట్ల ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ అనేది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే ఒక ప్రొఫెషనల్ టి 20 క్రికెట్ టోర్నమెంట్. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక ప్రతిభకు పోటీ వేదికను అందించడానికి,జిల్లా స్థాయి క్రికెట్ ,జాతీయ వేదిక మధ్య అంతరాన్ని తగ్గించడానికి దీనిని ప్రారంభించారు. ఫ్రాంచైజ్ ఆధారిత ఫార్మాట్‌లో ఆడబడే ఏపీఎల్,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే జట్లను ఒకచోట చేర్చుతుంది. లీగ్‌లో ఆటగాళ్ల వేలం, జట్టు నిలుపుదల, గ్రేడెడ్ ప్లేయర్ కేటగిరీలు ఉంటాయి. ఏపీఎల్ సీజన్ 4లో జరిగే 25 మ్యాచులో 21 లీగ్ మ్యాచ్లు,4 ప్లే ఆఫ్స్ జరుగుతాయి. ఏపీఎల్ సీజన్ -4లో విజయవాడ సన్ షైనర్స్, రాయల్ ఆఫ్ రాయలసీమ, సింహాద్రి వైజాగ్ లయన్స్, తుంగభద్ర వారియర్స్ , అమరావతి రాయల్స్, కాకినాడ కింగ్స్,



భీమవరం బుల్స్ జట్లు పోటీ పడనున్నాయి. కాగా, ప్లేయర్స్ ను ప్రోత్సహించటానికి భారీ స్థాయిలో ప్రైజ్ మనీని కూడా నిర్వాహకులు ప్రకటించారు. ఏపీఎల్ సీజన్ -4 విన్నర్ జట్టుకి రూ. 35 లక్షల ప్రైజ్ మనీ, రన్నరప్ టీమ్ కి రూ. 20 లక్షలు ఇవ్వనున్నారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ నిర్వహణ బాధ్యులు పూర్తిగా రాజకీయ నేతలు చేతులకు వెళ్లడమే విమర్శల పాలవుతుంది. ఏ లక్ష్యంతో అయితే ఏపీఎల్ ప్రారంభించారో అది పూర్తిగా నెరవేరాలంటే క్రీడలలో రాజకీయ జోక్యం లేకుండా చూసుకోవాలి. కానీ కూటమి ప్రభుత్వ మాత్రం కావాలని క్రీడలలో తల దూరుస్తూ అక్కడ కూడా రాజకీయాలు చేయడం పట్ల ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. క్రీడల పేరుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారా లేక రాజకీయ నేతలను ప్రోత్సహిస్తున్నారా అనేది తెలియలేదు అంటూ ప్రతిపక్ష నేతలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.

### మీడియా పై ఏసీఏ ఓవర్ యాక్షన్..!

ఏసీఏ - విడిసిఏ స్టేడియంలో జరిగే మ్యాచ్ లకు ప్రేక్షకులకు కనువిందు చేసి చూపించే కీలక పాత్ర మీడియా కు ఉంది. ఐపీఎల్,ఏపీఎల్ టి 20,టెస్ట్ మ్యాచ్ లు ఏదైనా విశాఖ లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ మొదటి నుండి జట్టు గెలుచుకున్న కప్పు వరకు అనుక్షణం అన్వేషిస్తూ ప్రచారం చేస్తోంది. కానీ ఈసారి విశాఖ మీడియా కు ఘోర అవమానం దక్కింది. రాజకీయ నేతల కు ఈ ఏపీఎల్ మ్యాచ్ లు వేదిక అవడం తో స్టేడియం గ్రౌండ్ లోకి మీడియా ను బహిష్కరించింది. కేవలం వాట్సప్ గ్రూప్ పెట్టి అందులో వారికి నచ్చినట్లు భజన గీతం పెట్టి కవర్ చేసుకోమని వదిలేసింది. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తీరు చేస్తున్న వారి పనుల పై కూటమి ప్రభుత్వం కి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తున్నట్లు బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మీడియా పై ఇష్టమచినట్లు బౌన్సర్ల ను పెట్టి దాడి చూసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడుకైనా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టి ఏసీఏ నిర్వాహకుల తీరు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గర్భిణీలు శ్రేయస్సుకై అంకిత భావంతో వైద్య సేవలందించాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సుకై వైద్య సిబ్బంది అంకిత భావంతో వైద్యసేవలు అందించాలని,అదే విధంగా గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వైద్య సిబ్బంది కృషి చేయా లని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ సిబ్బం దికి దిశ నిర్దేశం చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లాల్లో పి ఎం ఎస్ ఎం ఎ కార్యక్రమం ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్ని రకాల రక్తపరీక్షలు చేయడంతో పాటు, ప్రిజ%శీ% 10 గురించి అవగా హన కల్పించి గర్భిణీలకు అంద జేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతా శిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాల న్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహా రాన్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. గర్భిణీలు రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గురికాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నా రు. ఈకార్య క్రమంలో పి హెచ్ ఎన్ ఎన్ జగదీశ్వరి,హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనువాస రావు, అంగన్వాడి వర్కర్లు, పల్ల కృష్ణవేణి, రౌతు పద్మ, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## సోదర సోదరీల మధురమైన బంధానికి ప్రతీక రాఖీ



**పార్వతీపురం,ఆగస్టు 9, మేజర్ న్యూస్ :** సోదర,సోదరీల మధురమైన బంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అని ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. రాఖీ పండగ సందర్భంగా తన సోదరి ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ హేమాక్షి శనివారం తన సోదరుడు డాక్టర్ జగన్మోహన్ కు రాఖీ కట్టి ఆశీర్వాదాలు అందుకున్నారు. అన్నా చెల్లెలు,అక్కా తమ్ముల బంధం సృష్టిలో ఎంతో మధురమైనదనీ, ప్రతీ ఏటా రాఖీ పండుగ రోజున సంప్రదాయంగా తన సోదరి రాఖీ కడుతుందనీ,సోదరిలకు ఎల్లవేళలా కష్టం కలుగకుండా చూడటమే రక్షాబంధన్ అని అన్నారు. తోబుట్టువులతో పాటు,సమాజంలో సాటి ఆడపిల్లలు,మహిళ పట్ల సోదరీ భావం పెంపొందాలని, ముఖ్యంగా యుక్త వయస్సు నుండే అలవర్చుకోవాలని రక్షాబంధన్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు

## మీకు అండగా మేముంటాం

**పాలకొండ, ఆగస్టు 9, మేజర్ న్యూస్ :** శక్తి టీమ్ 3 పాలకొండ, టీమ్2 పెట్రోలింగ్ డ్యూటీ లో భాగంగా శనివారం ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ ప్రకృతాంబ కానిస్టేబుల్ గణపతి ఉమెన్ హాస్టల్ కు వెళ్లడం అయినది అక్కడ ఆడపిల్లలకు ఉమెన్స్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ గురించి అవేర్నెస్ కల్పించడం అయినది,



కానిస్టేబుల్ గణపతి మాట్లాడుతూ ఆడపిల్లలకు ఎన్నో జాగ్రత్తలు చెప్తూ మీ అందరికీ నేను అన్నదమ్ముడు వలె అండగా గా ఉంటానని ఆపద సమయంలో 112 కి కాల్ చేయాలని చెప్పినారు అనంతరం స్టూడెంట్స్ అతని ప్రసంగాన్ని విని రాఖీలు కట్టి సంతోషాన్ని వ్యక్తపరిచినారు.

## ఓ ప్రేమ చిత్రం మంచి విజయం సాధించాలి



**పార్వతీపురం,ఆగస్టు 9, మేజర్ న్యూస్ :** స్క్రీన్ ప్లే పిక్చర్స్ పతాకం పై ప్రవీణ్ కె వి నిర్మాణంలో చిరంజీవి కృష్ణపల్లి దర్శకత్వంలో మొదటి చిత్రంగా రూపుదిద్దుకుంటున్న ఓ ప్రేమ చిత్రం మంచి విజయం సాధించాలని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. ఈ మేరకు పార్వతీపురానికి చెందిన చిత్ర బృందం అమరావతిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ చిత్రానికి సంబంధించి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో యూనిట్ బృందం ఆనందం వ్యక్తం చేసింది. పార్వతిపురం చేరుకున్న దర్శకులు చిరంజీవి శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రేమ కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఇటీవల కులుమనాలి, అరకు ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, మరి కొన్ని రోజులు పార్వతిపురం మన్యం జిల్లా పరిసర ప్రాంతాల్లో చిత్రానికి సంబంధించిన మిగిలిన షెడ్యూల్ పూర్తి చేసి త్వరలోనే తరిగెక్కించబోతున్నామని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన మినిస్టర్ గారికి ఓ ప్రేమ మూవీ టీమ్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో హీరో సాయి తేజవర్మ, హీరోయిన్ మధుస్మిత, నటులు శాంతారామ్, ప్రసాద్ ఉద్దవోలు, జీ.బాల భాస్కర్. సాయి లంక, అసిస్టెంట్ డైరెక్టర్ పృథ్వీరాజ్, మేనేజర్ సంపత్ కుమార్. పాల్గొన్నారని తెలిపారు.

## ఘనంగా రక్షా బంధన్ వేడుక



**లక్కవరపుకోట, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండలం లో శనివారం అన్నా చెల్లమ్మ అక్కా తమ్ముళ్ల అనుభందం కి ప్రతీక అయినా రాఖీ పండగను ఘనంగా జరుపుకున్నారు తెల్ల వారు జాము నుంచే అన్న ను చేరుకోవాలని చెల్లి అక్కని చేరు కోవాలి అని తమ్ముడు ప్రయాణం కొనసాగించారు అక్క చెల్లి అన్న తమ్ముళ్లను చేరుకొని తమ అనుబంధం కి పవిత్ర చిహ్నం గా భావించే రంగు రంగుల రాఖీ లను ఎంతో ప్రేమ తో కట్టి అన్న దగ్గర ఆశీర్వాదములు తీసుకొని తన కెప్పుడు తోడుగా నిలవాలనే హామీ తీసుకొని సంతోషం ను పంచు కున్నారు ఎక్కడ చూసిన ప్రతి ఒక్క రి చేతికి రాఖీ దర్శనం ఇచ్చి అన్ని చోట్ల సందడి నెలకొంది ఎన్నో ఏళ్ళు గా ఈ పండగ జరుగుతుంది అయితే ప్రతి ఏడాది దీనిని అత్యంత ఉత్సాహంగా వయసు తో సంబంధం లేకుండా జరుపుకోవడం ఎంత దూరం లో వున్నా తమ సోదరుడు సోదరిని కలిసి రాఖీ కట్టి తమ అనుబంధంను గుర్తు చేస్కోవడం ఈ పండగ ప్రత్యేకంగా చెప్పాలి ఈ విదంగా అన్న అక్క తమ్ముడు చెల్లి తమ ప్రేమ ను ఆప్యాయత పంచుకొని ఇరువురు సంతోషం గా ఉండాలి అని కోరుకుంటూ స్వీట్ పంచుకోవడం ఒక చక్కటి దృశ్యం గా చెప్పవచ్చు.

# గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్






**సీతంపేట, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఈరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.సీతంపేట ఏజెన్సీ ఏరియాలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఈ వేడుకలను సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ నుండి ఐ టి డి ఎ ప్రాంగణం వరకు సాగింది. తదుపరి ఆదివాసి దేవత విగ్రహానికి ఎమ్మెల్యే, కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. తర్వాత ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. వివిధ గిరిజన పాఠశాల విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆహుతుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మనం అంతర్జాతీయ అదివాసి దినోత్సవాన్ని ప్రపంచ స్థాయిలో జరుపుకోవడం నిజంగా చాలా గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆదివాసి ప్రజల ప్రాచీన జీవితం, వారి ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పండగలు మరియు వారి సంస్కృతి సంప్రదాయాలను మననం చేసుకోవడ నిజంగా చాలా ఆనందంగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరొక్కసారి ఈ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ఆదివాసి సమాజానికి మరొక్కసారి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకొంటున్నాను. గిరిజనుల సంస్కృతి, భాష, సాంప్రదాయాలను రక్షించడం, భూహక్కులు, జీవవైవిద్యం మీద వారి పాత్రను గుర్తించడం అనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవాలని ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఈ తీర్మానాన్ని గౌరవిస్తూ 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు గౌరవ చంద్రబాబు నాయుడు గారు ఈ యొక్క ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్ణయం తీసుకొనడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు మన ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ ఆదివాసీ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. అదే పరంపరలో ఈ సంవత్సరం కూడా మన జిల్లా రథసారథి అయినటువంటి జిల్లా కలెక్టర్, మన శాసన సభ్యులు మరియు మీ అందరితో ఈ పండుగ జరుపుకోవడం చాల ఆనంద దాయకమని అన్నారు. ఈ సంవత్సరం (2025) ఈ పండగ ముఖ్యం 'ఇంటెలిజెన్స్ ఆర్టిఫిషియల్ హక్కులకు రక్షణ, భవిష్యత్తును సుందరంగా తీర్చడం" అనే ప్రధాన థీమ్ తో జరుగు జరుగుతోంది. స్థానిక ఆదివాసి సమాజం ప్రాచీన పరిజ్ఞానం యొక్క గార్డియన్లుగా, జీవవైవిధ్య సంరక్షకులుగా, సంస్కృతిరక్షకులుగా ఉండాలని ఆశిస్తూ గుర్తిస్తూ, (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యొక్క అవకాశాలు, ప్రమాదాలను సమతులంగా చూసి దాన్ని ఆదివాసి సమాజం తమకు అనుగుణమైన రూపంలో రూపొందించుకోవాలి అని ఐక్యరాజ్యసమితి ఆదివాసి సమాజంకు పిలుపునిస్తుంది.ఐటీ డి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూసమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సీతంపేట జిల్లా పరిధిలో, 20 ట్రైబుల్ సబ్ ప్లాన్ మండలాలనందు 1239 ఆవాస ప్రాంతాలు కలవు. ఈ 1239 ఆవాస ప్రాంతాలలో సుమారు 1,63,001గిరిజన జనాభా కలదు. వీరి అభివృద్ధికి ఐ.టి.డి.ఎ. సీతంపేట ద్వారా వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు. చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా విద్య, వైద్యం, మౌళిక సదుపాయాలైన రహదార్లు, త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, గృహ నిర్మాణాలు కొరకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు సాగడం జరుగుతుంది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిధిలో 47 ఆశ్రమపాఠశాలలు, 191 జి.పి.ఎస్.పాఠశాలలు, 18 పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాలు, 04 రెసిడెన్షియల్ పాఠశాలలు, 34 రెసిడెన్షియల్ కళాశాలలు,02 మినీ గురుకులంలు, 02 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు వెరసి మొత్తం 268 గిరిజన విద్యాలయాల్లో 20168 విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం నుండి ఉచితంగా స్టూడెంట్స్ కిట్స్ ద్వారా యూనిఫాము క్లాత్, స్కూల్స్ ట్యాగ్లు, భూట్లు, భూట్లు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మరియు నిఘంటువు అందిచబడుచున్నవి మరియు బెడ్ షీట్లు, ఉన్ని రగ్గులు, ట్రంక్ బాక్సు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,ఉచిత ఆహారం మరియు ఉచిత విద్య గిరిజన విద్యార్థులకు అందిచబడుచున్నవి. పోస్ట్ మాట్రిక్ స్కాలర్షిప్ పథకం క్రింద 1335 మంది విద్యార్థులకు రూ.71.26 లక్షలు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమచేయడం జరిగినది. అదే విదంగా పోస్ట్ మాట్రిక్ స్కాలర్షిప్ పథకం ద్వారా 770 మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.70.75 లక్షలు విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమచేయడం జరిగినది. 2024-25 విద్యా సంవత్సరానికిగాను, పరీక్షలకు 1680 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకాగా 1533 మంది మొత్తంగా 31 శాతం ఉత్తీర్ణుల సాధించడమైనది. గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలన కొరకు శ్రీకాకుళం జిల్లా పరిధి లో 109972 మందికి సికిల్ సెల్ ఎనిమియా సాల్యుబిలిటీ టెస్ట్ లు చేయడం జరిగినది. ఇందులో 180 మంది పాజిటివ్ గాను, 4882 మంది గాను మరియు 93396 మంది నెగటివ్ గాను నిర్ధారించబడిరి. పాజిటివ్ గా గుర్తించబడిన 180 మందికి తదుపరి వ్యాధి నిర్ధారణ కొరకు కేజీహెచ్ వైద్యుల ఆధ్వర్యంలో హెచ్పపిఎల్ ఐ పరీక్షల నిర్వహించగా వీరిలో 79 మంది పాజిటివ్గా నిర్ధారించబడిరి. ప్రభుత్వం వారి ద్వారా పెన్షన్ సదుపాయం కల్పించుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. ఏజెన్సీలో మాతా శిశు మరణాలు నివారించడానికి మరియు సుఖవంతమైన ప్రసవాల కొరకు సీతంపేట యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు గర్భిణీ స్త్రీల కొరకు వసతి గృహం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నిరంతర పర్యవేక్షణ కొరకు వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగింది. ఇంతవరకు 291 మంది గర్భిణీస్త్రీలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడం జరిగింది. సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో రహదారి సౌకర్యం లేని 291 ఆవాస ప్రాంతాలకు గాను, 215 గిరిజన గ్రామాలకు రూ. 13,983.90 లక్షల అంచనా వ్యయంతో 215 రోడ్డు పనులు మంజూరు కాబడినవి. పనులు ప్రగతిలో ఉన్నవి. ఇంకనూ రహదారి సౌకర్యం లేని 76 ఆవాస ప్రాంతాలకువచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి స్థాయి రహదారి సౌకర్యాలు అందిచుటకు చర్యలు తీసుకొనబడు చున్నవి. గిరిజన గ్రామాలకు సురక్షిత త్రాగు నీరు అందించుటకు జల జీవన్ మిషన్ పథకం . ద్వారా 1793 పనులు రూ.30,774.19 లక్షల అంచనాలతో మంజూరు కాబడినవి. ఇంతవరకు 395 పనులు పూర్తి కాబడినవి. మిగిలిన 1318 పనులు ఈ ఆర్థిక సంవత్సరం లో పూర్తి చేయడం కోసం చర్యలు తీసుకొనబడు చున్నవి. కొండ చీపుర్లకు గిట్టుబాటు ధర కల్పించుటకు ఫార్వర్డ్ ఆక్షన్ పద్ధతిని అందుబాటులోకి తీసుకు రావడం వలన గిరిజనులకు మంచి గిట్టు బాటు ధర కల్పించడం జరుగుతుంది. అదే గత సంవత్సరం లోదీనివలన ఈ సంవత్సరం 2,87,272 చీపుర్లు అమ్మకం జరిగింది. 9,927 మాత్రమే అమ్మకాలు జరగడమైనది. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలకు కావలసిన నాణ్యమైన సరుకుల అమ్మకాలు కొరకు ఒక మొబైల్ గిరి బజార్ వాహనం అందుబాటులో కి తీసుకు రావడం జరిగినది.రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో నివసిస్తున్న 218 ఇల్లు లేని గిరిజనులకు 4.50 ఎకరాల ఇండ్ల స్థలాలను ఆర్ ఒ ఎఫ్ ఆర్ పథకం ద్వారా కేటాయించడం జరిగింది.అదేవిధంగా ఈ పథకం ద్వారా 135 మంది లబ్దిదారులకు 163.5 ఎకరాల అటవీ భూమి పై హక్కులు కల్పించడం జరిగినది.అటవీశాఖ అభ్యంతరాలు తెలిపిన 42 రోడ్డు పనులకు 23.52 హెక్టర్ ల భూమిని పథకం ద్వారా కేటాయించడం జరిగినది. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లాలో 33 శాతం గిరిజనులే ఉన్నారని ఈ గిరిజనులలో లక్ష మంది పైబడి పివిజిటీలు ఉన్నారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం వివిధ రకాల పథకాలతో వారి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గిరిజనులు అమాయక ప్రజలు స్వచ్ఛమైన మనసు కలవారు. సీతంపేటలో ప్రకృతిని ఆస్వాదించడానికి ఎన్నో జలపాతాలు కొండలు వాగులు ఉన్నాయని, ఎంత స్వచ్ఛమైన మనసు ఉన్న గిరిజనులు ఉండే ఈ ప్రాంతంలో వారికి ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

### ఉన్నత స్థానాలు అదిరోహించాలంటే చదువుతోనే సాధ్యం: ఎమ్మెల్యే జయకృష్ణ

ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ఉన్నత స్థానాలు అధిరోహించాలి అంటే చదువు ఒకటే మార్గం అని మన గిరిజన అందరికీ ప్రత్యేక అవకాశాలు ప్రభుత్వాలు కల్పించే కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, గిరిజనులు పండించే పంటలు జిసిసి ద్వారా కొండచిపుర్లు పసుపు జీడిపిక్క మొదలైన వి ఎగుమతులు చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కొండ చివరి ప్రాంతం వరకు రోడ్డు సౌకర్యం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని. మారుమూల గిరిజన ప్రాంతాలలోఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితిల్లో ఉన్న గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సీతంపేట గిరిజన ప్రాంతంలో త్వరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రానున్నది అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి చిన్నబాబు, పాలకొండ డి.ఎస్.పి రాంబాబు, సిఐ చంద్రమౌళి, డిప్యూటీ డీఈవో రామ్మోహన్రావు, ఏఎంవో కోటిబాబు, ఉపాధిహామీ ఏపీడి శ్రీహరిరావు, డిప్యూటీ డిఎం హెచ్ వో విజయ పార్వతి, ఇతర అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, గిరిజన సంఘ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి




**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.అక్క తమ్ముళ్లు ,అన్న చెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. వ్యాపా రులు వివిధ రకాల నమూనాలు కలిగిన రాఖీలను విక్రయించేందుకు ఏర్పాటుచేసిన దుకాణాల్లో రాఖీల ను కొనుగోలు చేశారు.అక్కా చెల్లెళ్లు శ్రావణి పౌర్ణమి రోజున అన్నదమ్ము లు చేతులకి రాఖీలు కట్టే విశిష్టమైన పండుగ రక్షాబంధన్.తమ్ముడికి అక్క,అన్నయ్యకు చెల్లెలు రాఖీలు కట్టారు.రాఖీలు కట్టిన అనంతరం మిఠాయిలను తినిపించారు.అదే విధంగా రాఖీ కట్టే సోదరికి కొందరు సోదరులు అభిమానంతో డబ్బులు ఇస్తుంటారు.మండల పరిధిలోని నాగూరు,గరుగుబిల్లి, పెద్దూరు, ఉద్దవోలు,రావివలస,రావుపల్లి, గొట్టివలస, గిజబ ఉల్లిభద్ర, శివ్వాం, తదితర గ్రామాల్లో రాఖీ పౌర్ణమిని ఘనంగా నిర్వహించుకున్నారు.

## వట్టిగెడ్డ రిజర్వాయర్‌లో సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** జియ్యమ్మవలస మండలంలో శనివారం వట్టిగెడ్డ రిజర్వాయర్ నుండి సాగునీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీద విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శివ, వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ యం. సత్యం నాయుడు, కాపు సంగ అధ్యక్షులు లంక గోపాలం మరియు టీడీపీ, బీజేపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉపాధిహామీలో పారదర్శకతకై సామాజిక తనిఖీలు

**ఎస్ఆర్పి ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడి**



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శకతకై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం నిర్ణయ యాప్ ద్వారా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతోందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు అన్నారు.మండల పరిధిలోని దళాయివలస గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ సభల ను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబం ధించి సామాజిక తనిఖీలను నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామా ల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిం దన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయిలో గ్రామ సభను నిర్వహించామన్నారు.గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్త యిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈసమావేశంలో ఎంపీటీసీ ప్రతినిధి బొంగు కోటేశ్వరరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి పోతుల వెంకటలక్ష్మి, మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ తో పాటు ఉపాధి హామీ పథకం సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

## రెల్లివలసను సందర్శించిన ఎమ్మెల్యే మాధవి

**బాధితునికి చెక్కు పంపిణీ.. గ్రామ సమస్యలపై ఆరా**



**పూసపాటిరేగ, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండలంలోని రెల్లివలస పంచాయతీని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శనివారం సందర్శించారు. ముందుగా పంచాయతీకి చెందిన యాక్సిడెంట్లో తీవ్రంగా గాయాలైన బాధితుడు కనకంకు ప్రమాద బీమా కింద ముఖ్యమంత్రి సహాయనిధి వేల చెక్కును బాధితు కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పంచాయతీలో ఉన్న వీధులను పరిశీలించి గ్రామస్థుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆరు నెలల కిందట ఇదే వీధులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి అప్పటి అధికారులు ప్రజాప్రతినిధులను మురుగు కాలువలతో పాటు వీధులను కూడా ఆహ్లాదకరంగా తీర్చేదిద్దాలని చెప్పడంతో తాజాగా పరిశీలన లో వీధులన్నీ పరిశుభ్రతతో పాటు మురుగునీరు లేకుండా ఉండడం పట్ల సర్పంచ్ అప్పలరాజును అభినందించారు. అదేవిధంగా పలు వీధులకు చెందిన బాధితులు రైతుల పెట్టు రైతుల పెట్టుబడి సాయం చాలావరకు అందలేదని, అదే విధంగా పింఛన్ల విషయంలో కూడా అర్హత ఉన్న వారి కూడా రావడం లేదని చెప్పడంతో సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ ఉన్న సంక్షేమ పథకాలపై సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి అధికార సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు, రెలీవలస, కందివలస సర్పంచులు అప్పలరాజు, గణేష్, తెదేపా నాయకుడు ఈశ్వరరావు, చల్లవాని తోట సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసరావు, దుర్గ, రె లీవలస ఉపసర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ విరాళంతో నిర్మించిన ఆదితల్లి విగ్రహవిష్కరణ



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ఎన్ ఆర్ ఐ ఓలేటి గౌరునా యుడు, దాత్రి దంపతుల సహకారంతో మండల పరిధిలోని తోటపల్లి నూతన జట్టు ట్రస్ట్ ఆశ్రమంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆదితల్లి విగ్రహంను శనివారం ఆవిష్కరించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో జట్టు ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ డొల్లు పారి నాయుడు మాస్టారు మాట్లాడుతూ తొలి శిశువుకు జన్మనిచ్చిన ఆది తల్లి విగ్రహం నూతన జట్టు ట్రస్ట్ భవనం లో ఆవిష్కరించడం చాలా సంతో షంగా ఉందన్నారు.సౌదీ అరేబియా నివాసి ఓలేటి గౌరునాయుడు, ధాత్రీ దంపతులు లక్షన్నర రూపాయలు విరాళంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఒకప్పుడు అందరం అడవుల్లోనే జీవించామని నాగరికత పెరిగే కొద్దీ అడవులు స్థానంలో కాంక్రీట్ జంగిల్స్ పుట్టుకు రావడంవలన పర్యావరణ సమతు ల్యత దెబ్బతినడంతో అనేక ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని డాక్టర్ పారినాయుడు పేర్కొన్నారు. పంచభూతాలను సమన్వయం చేసుకుంటూ ప్రకృతిని కాపాడి నప్పుడే మనిషి మనుగడ సాఫీగా సాగుతుందన్నారు.ఇందు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఎన్ ఆర్ ఐ ఓలేటి గౌరునాయుడు మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం తాను కూడా జట్టు ట్రస్ట్ కార్యాలయంలో పనిచేయడం జరిగిందని, అయితే ప్రస్తుతం జట్టు ట్రస్ట్ లో లేకపోయినా ట్రస్ట్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అప్పటి నుండి తన వంతుగా సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.సభ ప్రారం భానికి ముందుగా వి సన్యాసిరావు ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడిన పాట సభికులను ఆలోచింప జేసింది.ఈకార్యక్రమంలో ప్రముఖ సినీ పాటల రచయిత తుంబలి శివాజీ, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, మార్కొండ నూకంనాయుడు, గొల్లు మురళీ మోహన్, మరడాన గౌరీశంకర్రావు, మురళి, ప్రబోద్, సునీల్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## 'అన్న క్యాంటీన్'కు ఆర్థిక సహాయం



**బొబ్బిలి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం, ఫూల్ బాగ్ కి చెందిన ఆదిమూలం లక్ష్మణరావు తనయుడు ఆదిమూలం వినయ్ రాజేష్ తన కళ్యాణం సందర్భంగా రూ10,000/- లను అన్న క్యాంటీన్ కు విరాళంగా శనివారం గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలకు ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ కు ఇలా విరాళాలు అందజేయడం మంచి శుభదాయకం అని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.

## విజయవంతంగా నిర్వహించిన చెస్ టోర్నమెంట్

**విజయనగరం టౌన్, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** నేడు విజయనగరం శ్రీ చెస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సుజాతా కాలేజిలో ర్యాపిడ్ మరియు బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ విజ యవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు బి.ఏ. రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా శ్రీమతి మంగళవేణి (సర్కిల్ ఇన్స్పెక్టర ఆఫ్ పోలీస్) పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 80 మంది చెస్ ఆటగాళ్లు ఈ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ర్యాపిడ్ లో ప్రథమ స్థానం పర్వేశ అక్కివరపు, ద్వితీయ స్థానం కృష్ణ సాయి సూరజ్, బ్లిట్జ్ లో ప్రథమ స్థానం పర్వేశ్ అక్కివరపు , ద్వితీయ స్థానంలో చంద్ర మౌళి విజేతలు గా నిలిచారు. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. శ్రీ చెస్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## మధ్యాహ్న భోజన పథకంలో సామూహిక వంట విధానం రద్దు చేయాలి




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన పథకంలో సామూహిక వంట విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ డిమాండ్ చేశారు.శనివారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో అనేక మార్పులు తీసుకొస్తున్నదని, మండలానికి ఒకచోట వంట నిర్వహించి విద్యార్థులకు భోజనాన్ని పంపిణీ చేసే ఆలోచన చేస్తున్నారని, ఈ ఆలోచన వలన మధ్యాహ్న భోజన నిర్వహకులకే కాకుండా విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 20 ఏళ్లుగా ఈ పథకంలో పనిచేస్తున్న వీరికి వేతనం కేవలం 3000 రూపాయలు చెల్లించి శ్రమదోపిడికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి, ఉపాధికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ మార్చుతున్న ప్రభుత్వం ఆ మెనూ అమలు చేసేందుకు కృషి చేస్తున్న వంట అమ్మలు పట్ల కనీస సానుభూతి ప్రదర్శించడం లేదని అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో అన్న భోజనం పథకానికి సరఫరా చేస్తున్న రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు!ఇప్పటికైనా మధ్యాహ్న భోజన పదక నిర్వహకుల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల కార్మికులందరినీ ఐక్యం చేసి పోరాడుతామని, భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించేందుకు ఈ ఆదివారం పార్వతీపురంలో జరిగే మధ్యాహ్న భోజన నిర్వహకుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గౌరీశ్వరరావు, మధ్యాహ్న భోజన నిర్వాహక సంఘం నాయకులు బిడ్డక సుశీల, భువనేశ్వరి, కాంచమ్మ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్షులుగా బిడ్డిక సుశీల,కార్యదర్శిగా బి. మాలతి ఉపాధ్యక్షులుగా హేమలత, ఉషారాణి, సహాయ కార్యదర్శులుగా భారతి, తేజోవతి కోశాధికారిగా కమలమ్మ తదితరులతో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

## గొంతుకోసుకుని వ్యక్తి ఆత్మహత్య

**విజయనగరం క్రైమ్, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** విజయనగరం మండలం లోని జమ్ము నారాయణ పురం సమీపంలో ఓ వ్యక్తి గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు భోగాపురానికి చెందిన పురుషోత్తంరావు ఎలియాస్ శ్రీధర్ గా గుర్తించారు. భార్యా భర్తల మధ్య డబ్బు కోసం తగాదాయే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. గీత తొలి భర్త ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పని చేస్తూ మృతి చెందాడు. వచ్చిన డబ్బును చూసి గీత తో పురుషోత్తంరావు సహ జీవనం చేస్తున్నారు. గీత దగ్గరున్న డబ్బంతా ఖర్చు చేస్తున్నాడని ఉదయం పురుషోత్తం తో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.. భార్యకు చనిపోతానని బెదిరించి పురుషోత్తం గొంతు కోసికున్నాడు. ఆసుపత్రి కి తరలిస్తుండగ మార్గ మధ్యంలో పురుషోత్తం మృతి చెందాడు. విజయనగరం రూరల్ ఎసై వి.అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువకునిపై దాడి కేసు నమోదు చేసిన పోలీసులు

**లక్కవరపుకోట, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండలం లోని కళ్ళే పల్లి లో శ్రీరాం పురం గ్రామానికి చెందిన వంశీ కృష్ణ ను కళ్ళే పల్లి గ్రామం కి చెందిన కడియాల హేమంత్ కడియాల తేజ అనే యువకులు కర్ర తో తల పై కొట్టి దాడి చేయడం తో తలకు గాయం అయ్యింది అని ఎం ఎల్ సి చేసి పిదప దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి నిందుతులను అదుపులోకి తీసుకున్నాం అని ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు కళ్ళే పల్లి లో ఓ కిరాణా షాప్ దగ్గర వస్తువులు కొనుగోలు చేస్తున్న తమ తో కావాలి అని గొడవ పడగా అక్కడ నుంచి హై స్కూల్ వైపు వెళుతున్న మమ్మల్ని వెంబదించి కర్ర తో దాడి చేసినట్టు గాయ పడిన వంశీ కృష్ణ పిర్యాదు లో పేర్కొన్నట్ల ఎస్ ఐ తెలిపారు

## గిరిజన హక్కులు, చట్టాలపై నిర్వీర్యం తగదు




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** కేంద్రం, రాష్ట్రంలో ఉన్న పాలక ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన గిరిజనుల హక్కులు, చట్టాలపై దాడులు చేస్తూ వాటిని నిర్వీర్యం చేసే దిశగా పాలన సాగిస్తున్నాయని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడు పై ఉందని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వై టి సి లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలతో గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లుతుందని అన్నారు.గిరిజన జీవన విధానంపై పక్షపాత వైఖరి అవలంబిస్తూ అడవి నుంచి వెళ్లగొట్టేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే చట్టబద్ధమైన జిఒ 3 ను రద్దుచేసి ఏజెన్సీలో నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాయని అన్నారు. ఆనాటి పోరాటం ఫలితంగా సాధించుకున్న 1/70, చట్టం, జిసిసి, ఐటిడిఏ సంస్థలను రక్షణ లేకుండా చేస్తున్నారని అన్నారు. గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటిడిఎ లో పాలన పూర్తిగా గాడి తప్పిందని అన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది అన్నారు. స్పెషల్ డిఎస్సి తో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు చట్టాల రక్షణకై ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ మాట్లాడుతూ.. అటవీ హక్కుల చట్టం ఏజెన్సీ ప్రాంతాల్లో పటిష్టంగా అమలు కావడం లేదన్నారు. చాలామంది గిరిజనులకు సాగుభూమికి పోడు పట్టాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. దీంతో గిరిజనులు భూమిపై హక్కు హక్కు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఏజెన్సీలో పరిశ్రమల పేరుతో భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి ఆదివాసీలను అడవి నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇదే జరిగితే తరతరాల నుంచి అడవినే నమ్ముకున్న గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళు గడుస్తున్నా గిరిజనులకు విద్య, వైద్యం, త్రాగునీరు నేటికీ మెరుగు పడలేదన్నారు. గిరిజనుల హక్కులపై ఉద్యమించిన నాడే రక్షణ ఉంటుంది అన్నారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఎల్విన్ పేట నుంచి గుమ్మ లక్ష్మీపురం వరకు గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, వేషధారణ తో నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ ఎన్.శేఖరం, ఎంఈఓ బి.చంద్రశేఖర్, కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, టిడిపి నాయకులు బిడ్డిక పద్మావతి, గిరిజన నాయకులు నిమ్మక సింహాచలం, అడ్డాకుల నరేష్, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతికుమార్, సిపిఎం నాయకులు ఎం. సన్యాసి రావు,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మండంగి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పువ్వల తిరుపతిరావు, యూటిఎఫ్ నాయకులు పత్తిక శంకర్ రావు, తోట రమేష్, ఆదివాసీ నాయకులు తోయక నాగభూషణ్,తదితరులు ఉన్నారు.

## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రాఖీ పండుగ

**విజయనగరం టౌన్, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు,మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఇంట రాఖీ పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా అన్నకు ఎ.రమాదేవి, ఎ.అమృత వల్లి, బి.పద్మ లు రాఖీలు కట్టి ఆశీర్వాదం పొందారు. అదేవిధంగా ఆయన



కూడా సోదరీ మణులను కానుకలతో గౌరవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా తమ సోదరుడు కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని వారు భగవంతుడిని కోరుకున్నారు. సోదరుడునీ అనురాగం తమపై జీవితాంతం ఉండాలని వదినమ్మ మజ్జి పుష్పాంజలి ప్రేమ కూడా తమపై ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం





**పార్వతీపురం, ఆగస్టు 9, మేజర్ న్యూస్ :** పార్వతీపురం గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రజల హక్కులను గుర్తించి, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆదివాసీలు ప్రకృతితో మమేకమై జీవించే విధానం, జీవనశైలి,జ్ఞానం, సాంస్కృతిక వారసత్వం ఎంతో విలువైనవన్నారు. ఆదివాసి వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీలకు ప్రభుత్వం కల్పించే పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఆదివాసీల కొరకు ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎస్ పి తెలిపారు. ఆదివాసీలు అభివృద్ధిలో ముందున్నారని పేర్కొన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. గిరిజనులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఎన్నో తరాల నుండి ఆదివాసీలు పర్యావరణాన్ని కాపాడుతున్నారని అన్నారు. ఆదివాసీలు తాము పండించే నాణ్యమైన వస్తువులు ఉపయోగించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కొంతమంది ఆదివాసీలు మద్యపానం తయారు చేయడం, సేవించడం చేస్తున్నారని, వారి వల్ల మిగిలిన వారికి చెడ్డ పేరు వస్తుందన్నారు. అనారోగ్యం బారిన పడతారని చెప్పారు. గంజాయిలో డబ్బులు వస్తాయని ఎవరో చెప్పడం వల్ల రవాణా తదితర అంశాలలో భాగస్వామ్యం అవుతూ జైలు జీవితం గడుపుతున్న వారు అనేక మంది ఉన్నారని తెలిపారు. భవిష్యత్తు బంగారంలా ఉండాలంటే చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అందువల్ల బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చాలా దూరం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో సుమారు 370 మిలియన్ల ఆదివాసీ జనాభా ఉన్నారని చెప్పారు. ఆదివాసీలకు కష్టపడే మనస్తత్వం ఉన్నా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందడం లేదని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదివాసీల అభివృద్ధికి చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారని పిఓ అన్నారు. జిఓ నెం 3పై గతంలో జరిగిన సమావేశానికి సంబంధించిన డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రికి పంపడం జరిగిందన్నారు. ఆదివాసి అభివృద్ధి, సంక్షేమ కోసం గిరిజనాభివృద్ధి సంస్థ పని చేస్తోందని తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతిలో 91 శాతం, ఇంటర్ లో 99 శాతం సాధించిన ఆదివాసీలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించారని అభినందించారు. 6 ఆశ్రమ పాఠశాలలో డిఎ జూగా పథకంలో భాగంగా కిచెన్, బిల్డింగ్ లు మంజూరయ్యాయని తెలిపారు. అంబులెన్సు 7 ఉన్నాయని, మరి 5 మంజూరు చేయడం జరిగిందన్నారు. 24 ఫీడర్ అంబులెన్సు అందుబాటులో ఉన్నాయని, బర్త్ వెయిటింగ్ 4 మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 17 గిరిజన పాఠశాలల్లో 4 పూర్తి అయ్యాయని, 13 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. ఆదివాసీ ప్రాంతాల్లో సీసీ రోడ్లును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మాజీ శాసన సభ్యులు నిమ్మక జయరాజు మాట్లాడుతూ ఆదివాసీలు అభివృద్ధిలో వెనకబడి ఉన్నారని, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఆదివాసీలు విద్యలో ముందజలో ఉన్నా, త్రాగు నీరు, సాగు నీరు, సంక్షేమంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆదివాసీ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార శాఖ ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను, ఇతర శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలను ప్రభుత్వ విప్ ఐటిడిఎ పిఓ, ఎస్ పి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి పి. మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.కృష్ణ వేణి, గిరిజన మహిళా నాయకులు మంచాల పారమ్మ, బిడ్డిక తమ్మయ్య, కొలక గౌరమ్మ, గిరిజన మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీమద్భాగవత సప్తాహం కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు స్వగృహంలో ఈనెల మూడవ తేదీ నుంచి నిర్వహిస్తున్న శ్రీమద్ భాగవత సప్తాహము మరి యు సప్తమ నవకుండీ గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు స్వగృ హంలోఈనెల మూడవ తేదీన ప్రారం భమైన శ్రీమద్భాగవత సప్తాహము మరియు సప్తమ నవ కుండీ గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అదే విధముగా భాగవ తోత్తములచే భాగవత సప్తహం కార్య క్రమము జరిగింది.భాగవత పారాయ ణంతో పాటు సత్సంగం ప్రవచనము లు తదితర కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు.శ్రీమద్ భాగవత సప్తా హము మరియు సప్తమ నవకుండీ గాయత్రి మహా యజ్ఞ కార్యక్రమం ప్రారంభం మరియు ముగింపు రోజున పాల్గొన్న రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామీజీ, శ్రీసర్వమంగళదేవి పీఠాధిపతులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మలు భక్తు లను ఉద్దేశించి అను గ్రహ భాషణం చేశారు.భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు సాయం కాలం 6 గంటల నుండి రాత్రి 8 గంట ల వరకు శ్రీకృష్ణ లీలామృతం దశమ స్కంధముపై డాక్టర్ రాంప్రసా ద్ సాహూ, శ్రీకాకుళం జిల్లా సంత కవిటి శ్రీవానంద ధర్మక్షేత్ర నిర్వా హకులు యాలాల శ్రీనివాసరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారులు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.శ్రీమద్ భాగవత సప్తాహము మరియు సప్తమ నవ కుండీ గాయత్రీ మహాయజ్ఞం కార్య క్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన నవకుండీ గాయత్రి మహాయజ్ఞంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము ను నిర్వహించడం జరిగిందని కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు తెలిపారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

## కళాసీలకు విశ్రాంతి భవనం నిర్మాణానికి శంకుస్థాపన: పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి పట్టణ పరిధిలో గల యుద్ధస్తంభం సమీపంలో బొబ్బిలి కళాసి సంఘం విశ్రాంతి భవనం నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కు ఘనంగా నిర్వహించబడింది. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని బొబ్బిలి గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం సర్పంచ్ బొద్దల పద్మ, పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడగంజి రమేష్ నాయుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, పట్టణ పెద్దలు నంబియార్ వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు బొబ్బాది తవిటినాయుడు, సుంకరి సాయి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త కొత్త రాజా, కళాసి సంఘం జనరల్ సెక్రటరీ వర్మ, కళాసి సంఘం పెద్దలు మరియు సభ్యులు పాల్గొన్నారు.ఈ విశ్రాంతి భవనం నిర్మాణం ద్వారా కళాసి సంఘానికి అవసరమైన సౌకర్యాలు లభించడంతో పాటు, భవిష్యత్తు తరాలకు మేలుచేసే వేదికగా నిలుస్తుందని శాసనసభ్యులు బేబీ నాయన తెలిపారు.

# అరకులోయలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**అరకులోయ, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని 1994 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఆదివాసులు అత్యుత్సాహంతో ఈవేడుకలు జరుపుకున్నారు. ఆదివాసీ జనజాతుల జీవన విధానం,సంస్కృతి,భాషలు, నమ్మకాలు,భూమి హక్కుల పరిరక్షణకు గౌరవంగా గ్రామ గ్రామాన ఆదివాసులు తమ పిల్ల పాపలతో కలిసి ఉల్లాసంగా ఆదివాసీ దినోత్సవ పండుగను ఈరోజు జరుపుకోవడం విశేషం. సాంప్రదాయక దుస్తులు ధరించి,విల్లంబులు చేత పట్టుకుని,అడ్డాకులతో తయారుచేసిన టోపీలను నెత్తిపై పెట్టుకుని,నృత్యాలు చేస్తూ కేక్ కట్ చేసి ఆదివాసులు నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. మండలంలోని చొంపి గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం,స్థానిక అంజలి రెసిడెన్సిలో జాతీయ కాంగ్రెస్ పార్టీ,కుసుమగుడ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, గిరిజనులు కలిసి ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అదేవిధంగా అరకులోయలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చర్చిలో 350 మంది పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మానవ మనుగడకు ఆదివాసులు దారులు చూపారని, అడవులకు తోడుండే అసలైన భూమి పుత్రులు గిరిజనులని ఈ సందర్భంగా పలువురు గిరిజన మేధావులు పేర్కొన్నారు.పలుచోట్ల నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకురాలు పాచిపెంట. శాంతకుమారి,మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత రేగం.చాణిక్య, వైసిపి సీనియర్ నాయకులు కమ్మిడి.అశోక్, పల్టాసింగ్.విజయ్ కుమార్, పాంగి.చిన్నారావు,గుడివాడ. ప్రకాష్ రావు,స్వాబి.రామ్మూర్తి, కిల్లో.రామన్న,కొర్రా.రాధిక, విజయ్ పాంగి.పెట్టెలి.సుస్మిత, పెట్టెలి.సుక్ర,బోయి.కిరణ్ కుమార్,బాలరాజు,గరం. పూర్ణ,ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి. రామారావు, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలగంజి. సోమేశ్వరరావు,పాచిపెంట. చిన్నస్వామి,ఎం.ప్రేమ్ కుమార్, పి.గంగాధర్,సమర్ధి. బంగారాజు,కొర్రా.మితుల, బలబద్దర్,జి.మంగ,టి. భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి



**అచ్యుతాపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల బంధానికి ప్రతీక ఈ రాఖీ పండుగ. ఈ పండుగను శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ రాఖీ పండుగను జరుపుకుంటారు. తమ సోదరులు ఎప్పుడు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ఈ పండగ రోజున సోదరీమణులు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వాదం తీసుకుంటారు. అలాగే తమ సోదరీమణులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాము అనేదే ఈ రాఖీ పండుగ యొక్క విశిష్టత.

# దేవి తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బొత్స



**మునగపాక, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో శ్రీ దేవి తల్లి అమ్మ వారిని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, ఎంపిటిసి మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలు అందజేసి, సత్కరించారు, అనంతరం భారీ అన్న సమారాధనకార్యక్రమాన్ని ప్రారంభించారు, ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, నిర్వహించారు, పల్లె అప్పలనాయుడు, మొల్లేటి శంకర్, మొల్లేటి వినోద్, పల్లె శ్రీనివాసరావు, కరోతి విజయ్ కుమార్, పల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు

# సోమవారం వివిధ గ్రామాల్లో పవర్ కట్



**రావికమతం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలలో ఈనెల 11 సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని నర్సీపట్నం డివిజన్ ఈపీడీసీఎల్ ఆపరేషన్ అప్పారావు శనివారం తెలిపారు. రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో కవ్వగుంట, కొమిర, మత్స్య పురం గ్రామాలలో ఉన్న విద్యుత్ లైన్ల పై వాలిపోయిన చెట్లు కొమ్మలను సోమవారం తొలగించనున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలి

## ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి భారతీయుడు వారి ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15న నిర్వహించుకునే స్వాతంత్ర్య స్వాతంత్ర దినోత్సవ వేడుకకు నాందిగా ఇళ్ల పైన జాతీయ జెండాను ఆవిష్కరించి మన ఐక్యతను దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# కొండకర్ల ఆవ పర్యాటక ప్రాంతంలో చెట్ల నరికివేత

## : పర్యావరణ దాడిపై పర్యాటకుల ఆందోళన



**అచ్చుతాపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం కొండకర్ల ఆవ సమీపంలోని ప్రైవేట్ స్థలం యజమాని, తన భూమి ముందు ఉన్న కొండకర్ల ఆవకు చెందిన ప్రభుత్వ భూమిలోని చెట్లను అనధికారంగా నరికివేశాడు. ఈ సంఘటన పర్యావరణ ప్రేమికులు, పర్యాటకుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తుండగా, ఈ విధమైన అనధికార చర్యలు పర్యావరణాన్ని, పర్యాటకాభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పర్యాటకులు సంబంధిత అధికారులను కఠిన చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు , స్థానికులు మరియు పర్యావరణ సంరక్షకులు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ విషయంలో అధికారులు తక్షణమే స్పందించి, పర్యావరణ రక్షణకు కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయండి

## ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండలంలో గుడ్డిప పంచాయతీ కొత్తూరు లో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి సాధ్య అసాధ్యాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఎండిఓ ఎన్ సీతారామస్వామి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామంలో కాలిపోయిన వీధిలైట్ల స్థానంలో కొత్త వాటిని వేయలేదని అందిన ఫిర్యాదుల మేరకు శనివారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి నర్సింగరావు తో చర్చించి వీధిలైట్లను దగ్గరుండి కొత్తవాటిని అమర్చారు. ఈ నేపథ్యంలో కొత్తూరు వద్ద సిమెంట్ రోడ్డుపై వాడుక నీరు నిలిచిపోవడం గమనించారు. ఇక్కడ మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం చేయడానికి అనుకూలంగా ఉంటే ప్రతిపాదనలు తయారు చేయాలని ఉపాధి హామీ పథకం ఏపీవో చిన్నారావుకు ఫోన్లో తెలియజేశారు. మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయింపుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున మండలంలో అన్ని గ్రామాలలో డ్రైన్ ల నిర్మాణానికి అనువుగా ఉన్న వీధులను గుర్తించాలని ఏపీవోకు సూచించారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మండలంలో అమ్మలాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ దేవి తల్లి అమ్మవారిని శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు పల్లి నర్సింగరావు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాల్లో ప్రజలందరూ ఐక్యమత్యంగా పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టెక్కలి పరశురాం, మొల్లేటి ఆనంద్, సూరిశెట్టి శివాజీ, పల్లె అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల అక్రమ తరలింపులపై చర్యలు చేపట్టాలి

## మీడియా సమావేశంలో తమ్మినేని చిరంజీవి నాగ్ డిమాండ్



**ఆమదాలవలస, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడిందని వైసీపీ యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్ ఆరోపించారు. ఆమదాలవలస పట్టణంలో శనివారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఆర్థిక సాయం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించేవారని, రైతు భరోసా పథకంలో భాగంగా సకాలంలో నగదు జమ చేసి సాగును పండగలా మార్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు ఎరువుల కోసం రైతు భరోసా కేంద్రాల వద్ద క్యూలు కడుతున్నారని, కూటమి పాలనలో పలువురు నాయకులు తమ ఇళ్లను గోదాములుగా మార్చి, ఎరువులను ఇష్టానుసారం పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి రైతులను కష్టాల్లోకి నెడుతున్నారని, ఈ పరిస్థితికి వ్యవసాయ శాఖ మంత్రి, కలెక్టర్, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమదాలవలసలో ఎరువుల అక్రమ తరలింపు ఆరోపణలు కొంతమంది వ్యవసాయ అధికారులు, రైల్వే సిబ్బంది, వ్యాపారులు కుమ్మక్కై అమదాలవలస రైల్వే గూడ్స్ షెడ్ గోదాముల నుంచి ఎరువులను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. రైల్వే నిబంధనల ప్రకారం 5-8 గంటల్లో ఖాళీ చేయాల్సిన వ్యాగన్లు, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసి రాత్రి సమయంలో ఖాళీ చేసి అక్రమ తరలింపులు జరుగుతున్నాయని అన్నారు. గోదాముల నుంచి రాత్రిపూటే ఎక్కువ ఎరువులు అక్రమంగా తరలిపోతున్నాయని, కంపెనీ ప్రతినిధులు, వ్యాపారులు, కొంతమంది అధికారులు కలసి ఈ వ్యవహారం నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలియజేశారు. రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టడం వల్ల పంటల సాగు దెబ్బతింటోందని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని అక్రమాలకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ వేసిన సిక్కోలు వాసి



**శజలుమూరు, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన నాయుడుగారి రాజశేఖర్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలు నమోదు చేశారు. న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ పి సి మోది సమక్షంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు అందించారు. గతంలో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ గా రెండుసార్లు,( 2017, 2022)పోటీ చేయటం జరిగింది. అనంతరము 2019 లో శ్రీకాకుళం పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, 2024లో జాతీయ పార్టీ బీఎస్పీ తరఫున పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. 2022 జూలై లో భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నామినేషన్ వేయడం జరిగింది. మరల ప్రస్తుతం 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేశారు.

# అనారోగ్య కారణాలతో వృద్ధుడు మృతి



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం లుకలాం గ్రామానికి చెందిన పిల్ల అప్పలనాయుడు చీమల మందు తాగి చనిపోయినట్లు కుమారుడు పిల్ల ఈశ్వరరావు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు పరిశీలిస్తే మృతుడు తన రెండు కాళు ళ్ళ, ముడుకులు పనిచేయకపోవడం వలన సరిగ్గా నడవడం కష్టం అవుతుందని కలత ఈనెల 1వ తేదీన అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉన్న చీమల మందు నీటిలో కలుపుకుని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం 06.42 గంటలకు చనిపోయారని కుమారుడు ఈశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# తలసేమియా వ్యాధితో యువకుడు మృతి



**కోటబొమ్మాళి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** తల సేమియా వ్యాధి సోకి కోటబొమ్మాళి మండలం విశ్వనాధపురం గ్రామానికి చెందిన చిగురువలస రంజిత్ (16) శనివారం ఉదయం మరణించాడు.

రంజిత్ తల సేమియా వ్యాధితో విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్లో రెండు నెలలుగా చికిత్స పొందుతున్నాడు. గతేడాది పదవ తరగతి పాసై ప్రస్తుతం ఆముదాలవలసలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. రంజిత్ మృతితో విశ్వనాధపురంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి సింహాచలం తల్లి అనురాధ తమ్ముడు గణేష్ రంజిత్ మృతితో శోకసముద్రంలో మునిగిపోయారు.

# కెజిబివి అక్రమ బదిలీలను ఆపాలి

## ఎపిసిపై చర్య తీసుకోవాలి : యుటీయఫ్



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** జిల్లాలో పనిచేస్తున్న పొందూరు,గార,కంచిలి కెజిబివిలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ లను కక్షపూరితంగా అక్రమంగా బదిలీ చేయడాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.కిషోర్ కుమార్,యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీరామ్మూర్తి తీవ్రంగా ఖండించారు. బదిలీలు నిలుపుదల చేయని పక్షంలో సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం ఎదుట పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏపీసి చిరుద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఏ విధమైన ప్రాథమిక విచారణ లేకుండా ఆరోపణలు ఉన్నాయని పేరుతో 100 కిలోమీటర్ల పైబడి బదిలీ చేయడం జిల్లా చరిత్రలో ఇదే ప్రథమమని, ఆరోపణలు ఉన్నాయని పేరుతో చర్యలు తీసుకోవడం సరికాదని, ఆయన వైఖరిలో మార్పురాని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టిలో పెడతామని, ఏపీసి పై వెంటనే చర్య తీసుకోవాలని యుటిఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల

# ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎస్. ఐ



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** "త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తల సముద్రం కమిటీ" వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణం లో ఆగస్టు 16 నుండి వేడుకలు జరుగును 23 వ తేదీన జరుగు ఊరేగింపుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను నరసన్నపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం వారందరూ కలసి ముఖ్య అతిథిలు గా విచ్చేయమని ఆహ్వానం పలకడం జరిగింది. తప్పక వస్తామని వేడుకలు ఘనంగా సంతోషంగా చేసుకోమని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బంది కి ఆహ్వానం పలకడం జరిగింది. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ అధ్యక్షుడు కృష్ణం నాయుడు కి, అగ్నిమాపక సిబ్బంది వారికి, బరోడా బ్యాంకు మేనేజర్ లకు పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగింది. వేదిక :- నరసన్నపేట .. వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా , మెయిన్ రోడ్డు వద్ద శ్రీ కృష్ణ కొలువు 16 నుండి కలదు. 23 వతేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఊరు ఎరిగింపు) కార్యక్రమం లోత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక - తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, వెంకట్, రమేష్, సాయి, కోమలి, గుప్తరాజు, భాస్కర్ రావు, నవ్య శ్రీ, మౌనిక, జ్యోతి లు పాల్గొన్నారు.

## 6200 లీటర్ల నాటు సారా పులుపు స్వాధీనం

- ఒకరు అరెస్ట్
- పట్టుబడిన నాటుసారా పులుపు, 3 వేల కేజీల బెల్లం పౌడర్
- విజయవాడ ప్రత్యేక బృందం తో కలిసి దాడులు
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ కూర్మారావు



**చింతపల్లి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** గంజాయి తో పాటు నాటు సారా, ధూమపానాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండా లని చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్ పెక్టర్ జె కూర్మారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని తమ్మంగుల పంచాయతీ లో భారీగా నాటు సారా బెల్లం పౌడర్, 50 లీటర్ల నాటు సారా ను విజయవాడ కు చెందిన ప్రత్యేక బృందంతో కలసి పట్టుకోవడం జరిగింద న్నారు. దీని విలువ సుమారు లక్ష 50 వేలు ఉంటుందని ఆయన తెలిపారు. నాటు సారా తయారు కి సంబంధించి తమ్మంగుల పంచాయతీకి చెందిన సాగిన చిట్టిబాబు వద్ద 6200 లీటర్ల పులుపు, 50 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తు న్నట్లు చింతపల్లి ఎక్సైజ్ సీఐ కుర్మారావు తెలిపారు.. ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి దారుణ హత్య

### – మద్యం మత్తులో యువకుడి ఉన్మాదం



**చీడికాడ / దేవరాపల్లి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్: చీడికాడ** మండలం ఎల్బీ పట్నంలో శనివారం తెల్లవారుజామున దారుణ హత్య జరిగింది. గ్రామానికి చెందిన గండి పైడితల్లమ్మ (75) ఉదయాన్నే బహిర్భూమికి వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన పవన్ సాయి (25) రాయితో దాడి చేసి హతమార్చాడు. స్థానికుల సమాచారం మేరకు, గత కొద్ది రోజులుగా గంజాయి, మద్యానికి బానిసైన



పవన్ సాయి మత్తులో తరచూ మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడు. శుక్రవారం రాత్రి అధిక మద్యం సేవించిన అతను, తెల్లవారుజామున పైడితల్లమ్మపై అకస్మాత్తుగా దాడి చేసినట్లు చెబుతున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధురాలిని చూసిన గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న చీడికాడ ఎస్ఐ సతీశ్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలి అమానుష హత్యతో గ్రామంలో భయం, ఆగ్రహం నెలకొంది. మద్యం, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై మరోసారి చర్చ మొదలైంది.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ



**దేవరాపల్లి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్: రాఖీపౌర్ణమి** పండుగ సంబరాలు మండల కేంద్రం దేవరాపల్లితో పాటు అన్ని గ్రామాలలో ఉత్సాహంగా జరిగాయి. బుడిబుడి అడుగుల చిన్నారులు నుంచి పెద్దలు వరకు అన్నదమ్ములకు రాఖీలు కట్టి, తీపి మాటలు చెబుతూ, మిఠాయిలు తినిపించి, తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఆడబిడ్డలు ఆనందంతో రాఖీలు కట్టగా, అన్నదమ్ములు వారికి బహుమతులు అందించి తమ ప్రేమను చాటారు. ఇళ్లల్లో, సామాజిక కేంద్రాల్లో వేడుకలు ఘనంగా రాఖీ పండుగ జరిగింది. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి అనుబంధాన్ని ముచ్చటించుకున్నారు. చెల్లెమ్మలు ప్రేమతో కట్టిన రాఖీలు అన్నల బలాన్ని పెంచాయంటూ మానసికంగా తల్లిదండ్రుల్లో చిరునవ్వులు కనిపించాయి.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్ తనిఖీ



**భీమునిపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం గొల్లలపాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలిక విద్యాలయమును జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ తనిఖీల్లో భాగంగా అసెస్మెంట్ పుస్తకాలను పరిశీలించారు. అన్ని సబ్జెక్టుల పుస్తకాలు విద్యాలయంలో సరిపడే విధంగా ఉన్నాయా లేదా పరిశీలించారు. ఎగ్జామ్ పెట్టే విషయంపై , పుస్తకాల భద్రత కు సంబంధించి డ్యూటి లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ తనిఖీలో భాగంగా డి. ఈ. ఓ. వెంట వచ్చిన వారిలో డీసీఈబి సెక్రెటరీ కృష్ణ కుమార్, భీమిలి ఏం. ఈ. ఓ.–2 శ్రీనివాసరావు, ఎ. ఎస్. పి. ఓ. అప్పలనాయుడు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామికి వెండి సామాగ్రి విరాళంగా అందజేత



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** సౌదీ అరేబియాలో ప్రస్తుతం నివాసం ఉంటున్న ఓలేటి గౌరు నాయుడు,ధాత్రి దంపతులు శని వారం శ్రీవేంకటేశ్వర స్వామి వారి నిత్య సేవలకు ఒక కేజీ బరువు గల వెండి శటగోపం, వెండి పళ్ళెం, గ్లాసు, హారతి దీపం, తదితర వెండి వస్తు వులను అందజేయడం జరిగిందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దొల్లు పారినాయుడు తెలిపారు.ఈ మేరకు చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాడేల తిరుపతిరావు చేతుల మీదుగా దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్య నారాయణ,ప్రధాన అర్చకులువి వి అప్పలాచార్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అన్నదాన సత్రం చైర్మన్ మొనంగి ప్రకాష్, డెవల ప్మెంట్ కమిటీ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, ఎంపీటీసి మరడాన సింహాచలంనాయుడు, మార్కొండ మురళీనాయుడు, మార్కొండ వాసుదేవరావు, సత్యం మాష్టారు,తామాడ పకీరు నాయు డు ,ఆఫీస్ మేనేజర్ రజని,తదితరులు పాల్గొన్నారు.

## రావుపల్లి శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని శ్రీసంతోషిమాత ఆలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాల ను నిర్వహించారు.అదే విధముగా శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.శ్రీ సంతోషి మాత ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ప్రాత: కాలమున శ్రీసంతోషి మాత ఉత్సవమూర్తికి క్షీరాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన అభిషేకములు కార్య క్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) రోజా దంపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసంతోషిమాత కు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.శ్రావణమాసం సంద ర్భంగవారంశ్రీ సంతోషిమాత ఆల యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల ను నిర్వహించారు.

## ఆనందపురం పిహెచ్సీని డీఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ



**ఆనందపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు శనివారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని అన్ని కార్యక్రమాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.

తనిఖీలో భాగంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన భవన నిర్మాణ పురోగతిని పరిశీలించి, పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక, ఆన్లైన్ నివేదికలు, మందుల గది, లేబర్ రూమ్, ప్రయోగశాల, వార్డులను పరిశీలించారు. అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేదా తెలుసుకున్నారు.

ప్రసవ గది, శస్త్రచికిత్స కోసం అవసరమైన ఆధునిక పరికరాలను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని, టీకాల కార్యక్రమం పద్ధతిగా నిర్వహించాలని, గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షబీనా భాను, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రవచనాలతో వైభవంగా జరిగిన సత్సంగ సభ



**సారవకోట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** కిన్నెర వాడ గ్రామంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దివ్య క్షేత్రం ఆలయం వద్ద శనివారం శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ తొమ్మిది గంటలకు గోమాత పూజ అనంతరం ఆధ్యాత్మిక గురువులు ఆధ్యాత్మిక స్వామీజీలు ఆధ్యాత్మికవేత్తలు తో ఆధ్యాత్మిక సత్సంగ మహాసభ నిర్వహించి గత యుగాలలో జరిగినటువంటి ఆధ్యాత్మికత పురాణాలు లో ఉన్న దైవ ప్రవచనాలు ప్రస్తుతం జరుగుతున్న ఆధ్యాత్మిక సేవలు కు ఎంతో తేడా ఉందని ఆధ్యాత్మికతను ఎక్కువ శాతం ఎవరూ అలవాటు పడడం లేదని అన్ని విషయాల్లో ప్రస్తుత మానవులు పోటీ పడుతుంటారు గాని ఆధ్యాత్మికతను గురించి అలవాటు పడకపోవడం గుర్తిస్తున్నారని ఆధ్యాత్మిక వేత్తలు పోల్చారు ఆధ్యాత్మిక దైవ ప్రవచనాలతో సత్సంగ సభ లో శనివారం ప్రసంగించారు ఆధ్యాత్మిక కు అలవాటు పడే ప్రజలు భక్తులు ఈ ప్రవచనాలు వినడానికి అనేకమంది హాజరవునారు అనేకమంది అన్నసంతర్పణ మధ్యాహ్నం నిర్వహించగా అనేకమంది భక్తులతో పాటు ప్రజలు తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు ప్రతినెల పౌర్ణమినాడు ఆలయ అర్చకులు కోరపాకసిద్ధయ్య స్వామీజీ ఆధ్వర్యంలో సత్సంగ మహాసభ నిర్వహిస్తుంటారు వీటితోపాటు అన్నసంతర్పణ నిర్వహిస్తుంటారుఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక గురువులు ప్రవచనాకర్తలు స్వామీజీలు ఆధ్యాత్మికవేత్తలు శ్రీ రామకోటి స్వామీజీ అచ్యుతాపురం బోయిన వెంకటరమణ ఆధ్యాత్మిక ప్రవచనాకర్త నరసన్నపేట పట్ల సోమేశ్వర రావు అల్లాడ కోబగాపు గణపతి బైరి అప్పన్న నరసన్నపేట నుండి వచ్చి ఆధ్యాత్మికత గురించి దైవ ప్రవచనాలు ప్రసంగించారు.

## సోదరుభావం పంచిన విజ్ఞాన భారతి విద్యార్థులు...



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** భారతీయ సాంప్రదాయంలో శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి అలాగే రాఖీ పౌర్ణమి అని అంటారు. ఈ రాఖీ పౌర్ణమి నాడు విజ్ఞాన భారతి నరసన్నపేట చిన్నారులు నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్ష అంటూ పోస్ట్ ఆఫీస్ లలో, పోలీస్ స్టేషన్లలో ,నరసన్నపేట వివిధ ప్రాంతాలలో చేతికి రక్ష కడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.శైలజ,సి హెచ్. శ్రీదేవి,కె. అరుణ కుమారి,ఎస్. హేమకుమారి, పి.అనురాధ, సిహెచ్ సూర్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న మెట్టూరు నేతలు




**కొత్తూరు, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** పాత పట్నం నియోజక వర్గకేంద్రంలో శనివారం నిర్వహించి న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో కొత్తూరు మండలం మెట్టూరు నేతలు గెడ్డవలస కమలాకరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరుభోలో దశరథ పాల్గొన్నారు. మెట్టూరు ప్రాంతం నుండి ఆదివాశీలను పాతపట్నం తరలించేందుకు కమలాకరారావు ఏర్పాట్లు చేశారు. ఆదివాసీల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూoదని అన్నారు.

## బాధిత కుటుంబానికి వితరణ



**నందిగాం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మండలం హర్షబాడ పం చాయతీ పెద్దగురు వూరు గ్రామానికి చెందిన పెద్దిం టి జానకిరావు రేకు ఇల్లు ఇటీవల విద్యుత్తు షార్టు సర్క్యూట్తో దగ్ధమవ్వడం తో టెక్కలి అసెంబ్లీ నియో జక వర్గ వైసీపీ ఇన్చార్జి పేరాడ తిలక్ నిత్యావసరుకులు, కొంత నగదు, దుస్తులు, దుప్పట్లు బుధ వారం రాత్రి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, చిన్ని జోగా రావు, మహేష్, బూరె మోహనరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



**నందిగాం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ సలాన జోగేంద్రనాయుడు అన్నారు. మం డలం మొండ్రాయవలసలో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం జరిగిన అవగా హన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అనుకూలమైన పలు ఇన్సూరెన్సు గూర్చి తెలి యజే శారు. ఈ కార్య క్రమంలో పెద్దతామరాపల్లి యూనియన్ బ్యాం కు ఫీల్డు ఆఫీసర్ పి. దీప్తిరేఖ, రాములు, రామారావు , గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం




**కొత్తూరు, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంన ప్రపంచ అదీవాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మక అప్పన్న మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం గిరిజను లు ఐక్యత తో పోరాడాలని అన్నారు. జిల్లా ల పునర్విభజన జరిగి మూడు సంవత్సరాలు గడుస్తున్న శ్రీకాకుళం జిల్లా లో ఐటిడిఎ ను పాలకులు ఏర్పాటు చేయలేదని, తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గిరిజనుల ప్రధాన పండుగని,ఐక్యరాజ్యాసమితి 1994 ఆగస్టు 9 గుర్తించిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కి ఎటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు కన్పించడం లేదన్నారు. ఇప్పటికి అనేక గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేవన్నారు.ముఖ్యంగా విద్య వైద్యం కరువైందన్నారు. రోడ్లు మంచినీరు కూడ కల్పించలేని దుస్థితి లో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీ లు తమ స్వార్ధం కోసం హామీలు ఇవ్వడం తప్ప నెరవేర్చిన దాఖలాలు కన్పించడం లేదన్నారు. ముఖ్యంగా పాలకులు నిర్లక్ష్యం వలన ఐటిడిఎ ఏర్పాటు లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పరిది లో గల గిరిజనులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కోర్ కమిటీ సమావేశం



**రణస్థలం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా బీజేపీ కోర్ కమిటీ సమావేశం ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ జిల్లా పర్యటన ఏర్పాటులు మరియు తిరంగా ర్యాలీ కార్యక్రమం వంటి అంశాలపై సమావేశం లో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు , రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవి బాబ్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి సవ్వాన ఉమామహేశ్వరి, మాజీ జిల్లా అధ్యక్షులు బిర్లింగి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ సూరం నాయుడు పాల్గొన్నారు.

# ఏ ఎస్ ఆర్ పబ్లిక్ స్కూల్ కెప్టెన్‌గా ఎల్బీ లిఫిన్



**అరకులోయ, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంలో భాగంగా ఇటీవల అరకులోయ అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ లో(సిబిఎస్ఇ) ఎన్నికలు నిర్వహించారు. 2025-2026వ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇన్వెస్టిట్యూర్ సెర్మనీని పురస్కరించుకొని డెమోక్రటిక్ పద్ధతిలో ఏ ఎస్ ఆర్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు పాఠశాల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ కెప్టెన్ గా ఎల్.బి.లిపఫిన్,వైస్ కెప్టెన్ గా ఎస్.కావ్య శ్రీ, హెడ్ బాయ్ గా బి.స్టీఫెన్,హెడ్ గర్ల్ గా వి.వైశాలి ఎన్నికయ్యారు. ఎల్ కే జి నుంచి 12వ తరగతి వరకు క్లాస్ కెప్టెన్లు,వైస్ కెప్టెన్ల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ఎకాడమిడిన్ (డైరెక్టర్)జి.వి. నరసయ్య మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి తద్వారా ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు గాను పాఠశాలలో ఎన్నికలు అవసరమని భావించి ఇటీవల ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,పిఆర్వో ఏవో, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి పాఠశాల సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి



**ఆనందపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎన్. ప్రేమ్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 11 వ తేదీ సోమవారం నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్‌లెట్స్ మరియు వాటి రికార్డులను పాఠశాలలో పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు అందజేసి, విద్యార్థుల శ్రద్ధ, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. తరువాత పాఠశాల లైబ్రరీని పరిశీలించిన డాక్టర్ ప్రేమ్ కుమార్, అందుబాటులో ఉన్న పుస్తకాల వసతులు, పఠన వాతావరణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 కే. గంగరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ దాడిశెట్టి రమేష్ కుమార్, డిసిఇబి కార్యదర్శి కృష్ణ కుమార్, ఏపీఓ సమగ్ర శిక్ష అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. చామని ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణశర్మ తెలిపారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో మండలంలోని వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సంబరాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గిరిజనులంతా ఏకమై ఒక పండగలా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థినిలతో థింసా నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్కాచెల్లెళ్లకు చీరలు పంపిణీ చేసిన జనసేన నాయకులు...



**నర్సీపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రక్షాబంధన్ పురస్కరించుకొని పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన నాతవరంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్య చంద్ర ఆధ్వర్యంలో అక్కా చెల్లెమ్మలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అక్క చెల్లెలు అంటే పవన్ కళ్యాణ్ కు అభిమానం అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడి సురేష్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సూర్యచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండేం దొరబాబు, నాతవరం మండలం అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల జనసేన పార్టీ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, పొన్నం పోతురాజు,వర్రే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలకు మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలి

## జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కృష్ణ ప్రసాద్



**బొబ్బిలి, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** సబ్ జైలులో ఉన్న ఖైదీలకు పక్కాగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎ. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన బొబ్బిలి సబ్ జైలు ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీల పట్ల సంబంధించిన అధికారులు సుహృద్భావ వాతావరణం కలిగించేందుకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం సబ్ జైలులో ఉన్న ఖైదీ లో గదులను, స్టోర్ రూం, వంటగది, శానిటేషన్ ను పరిశీలించారు. ఈయన వెంట జైలు పరిశీలికులు న్యాయవాది సి. హెచ్.ఎల్ వి. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శ్రీను సోల్జర్స్‌తో రాఖీ బంధం జరుపుకున్న సిరమ్మ



**విజయనగరం టౌన్, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** ఈరోజు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) స్వగృహం అయిన సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్ లో రాఖీ పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలో ఉన్న సోల్జర్స్ సభ్యులు అందరికి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక ఈ రాఖీ పండుగ అని ఆమె అన్నారు. మరియు మీ జీవితాలు ఆనందం, శాంతి మరియు శ్రేయస్సు తో నిండి ఉండాలని, రాఖీ పండుగ స్ఫూర్తితో మనందరి మధ్య ఉన్న ఈ బంధం మరింత దృఢంగా మరియు ఆత్మీయంగా మారాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు మాట్లాడుతూ ఈ రాఖీ పండుగ తమ జీవితంలో మరచిపో లేనిది అన్నారు. జీవితాంతం సిరమ్మ తోనే కలిసి ప్రయాణం చేస్తా మన్నారు.

# రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



**ఆనందపురం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ఇటీవల తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్వగృహములో భూమన అనుచరులు దళిత యువకుడ్ని బంధించి దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ విశాఖ జిల్లా ఆనందపురం మండలం లోడగలవానిపాలెం ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు సియ్యాద్రి రాంబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పిమ్మట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు బోని సన్ని బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కులాల మధ్య రాజకీయ అధికారం మార్పిడి తప్ప ఏ రాజకీయ పార్టీ అధికారానికి వచ్చిన దళితులకు ఒరిగిందేమీ లేదని అన్నారు ముఖ్య అతిథి మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు మాట్లాడుతూ ఈమధ్య తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్వగృహంలో భూమన అనుచరులు దళిత యువకుడిని నిర్బంధించి దారుణంగా కొట్టి హింసించిన సంఘటన కరుణాకర్ రెడ్డి ప్రమేయంతో జరిగిందని అతనిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోపాలరావు డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో కాకినాడ దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య డోర్ డెలివరీ అలాగే డాక్టర్ సుధాకర్ మరణం చీరాల కిరణ్ ఉదాంతం. రాజానగరం నియోజకవర్గంలో దళిత యువకుడు ప్రసాద్ శిరోమండనం ముఖ్యమైనవి గత ప్రభుత్వంలో ఇద్దరు ఎస్సీ మహిళ హోం మంత్రులు ఉన్నప్పటికీ దళితులపై దాడులు విపరీతంగా జరిగాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ గత ప్రభుత్వానికి భిన్నంగా పరిపాలన కొనసాగలేదని అన్నారు ముఖ్యంగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లో గుర్రంపాలెంలో దళిత బాలికను బంధించి 17 మంది యువకులు దపదపాలుగా అత్యాచారం చేయడం వలన సదరు బాలిక ఎనిమిది నెలల గర్భం దాల్చిందని అలాగే తిరుపతి జిల్లాలో జేమ్స్ అనే బీటెక్ విద్యార్థిని అగ్రవర్ణ విద్యార్థులు కిడ్నాప్ చేసి కారులో చిత్రహింసలకు గురిచేసి దాడి చేసి బలవంతంగా మూత్రాన్ని నోట్లో పోసి త్రాగించారని అలాగే పిఠాపురం నియోజకవర్గంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు రాష్ట్రంలో దళిత హోం మంత్రి ఉన్నప్పటికీ దళితులపై జరుగుతున్న దాడుల పై పర్యవేక్షణ లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా దళితులపై హత్యలు అత్యాచారాలు జరుగుతున్న వైనాన్ని తప్పు పట్టారు భవిష్యత్తులో దళితులపై జరిగే దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు లంక పైడ్రాజు రాచర్ల ముకుందరావు యాగంటి రామారావు ఎజ్జల దాసు బోని ముత్యాలు నిమ్మకాయల అప్పలరాజు సియాద్రి వాసు బొబ్బది రామారావు పొట్నూరి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనంతునికి అద్దాల మండపం బహుకరణ



**పద్మనాభం,ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ అనంత పద్మనాభ దేవస్థానం స్వామివారికి పద్మనాభం పంచాయతీ అర్చుగునిపాలెం పాలెం గ్రామానికి చెందిన తాలాడ రామకృష్ణ మాస్టారు దంపతులు శనివారం అద్దాల మండపాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశంలోనే ఎంతో ప్రతిష్ట కలిగిన శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా తాలాడ రామకృష్ణ మాస్టారు దంపతులను చూసి, మిగిలిన భక్తులు దేవస్థానం అభివృద్ధి కొరకై, వారికి తోచిన సహాయం అందించాలని తెలిపారు.

## డాక్టర్ బాబు పరిశీలన పరామర్శ...



**నరసన్నపేట, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం శివరాంపురం గ్రామంలో ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయాలు పాలైన జల్ల మోహనరావు ను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ప్రమాద వివరాలు తెలుసుకొని వైద్య పరీక్షల వివరాలు, ఎక్సరేలను పరిశీలించారు. ఈ పరామర్శలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ , జడ్పిటిసి చింతు రామారావు, మండల అధ్యక్షులు లుకలాపు రవి , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బొది ఈశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మాజీ సర్పంచ్ దుల్ల రమణ, అంపోలు సుధ , లుకలాపు గోవింద తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై మూడు రంగుల జెండా ఎగరాలి




**శ్రీకాకుళం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు మేరకు ఈ రోజు షిర్డీసాయి నగర్ పార్కు వద్ద స్థానిక సచివాలయ సిబ్బంది ఆధ్వర్యం లో హర్ ఘర్ తిరంగా, హర్ ఘర్ స్వచ్ఛత పై ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 8 నుండి 15 వరకూ ప్రతీ ఇంటిపై మూడు రంగుల జెండా ప్రతీ ఇంటి ముందు స్వచ్ఛత పాటించాల ని వివరించారు. ఈ సందర్భంగా పి ఎం జె బాబు మాట్లాడుతూ శ్రీకా కుళం జిల్లా ఏర్పడి 75 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 13,14,15 తేదీలలో వత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. కావున ఈ పండుగ 56 అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని అదేవిధంగా ఈ మూడు రోజులు సచివాలయ పరిధిలో పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాలని సచివాలయంసిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది శివాజీ, చిరంజీవి శివ, సువర్ణ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో కార్తికేయ నూతన హాస్పిటల్ స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంలో గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానికి వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి ఆధునిక వైద్యసదుపాయాలు కలిగిన ఆసుపత్రులు అవసరం.కార్తికేయ హాస్పిటల్ ప్రారంభం పాతపట్నం ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది" అని తెలియజేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**పాతపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఆదివాసీల సమగ్ర అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.పాత పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవన విధానం మార్చేందుకు, విద్యా, ఆరోగ్యం తో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు 1983లో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఐటిడిఎ లను స్థాపించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర లోని గిరిజనుల అధికంగా ఉండే పాడేరు ప్రాంతంలో గిరిజనుల మధ్య ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను జరుపుకుని గిరిజనుల పైన ఉన్న మామకారాన్ని చాటి చెప్పారని అన్నారు. ఏడాదిలోనే వెయ్యి కోట్ల రూపాయలను వెచ్చించి గిరిజన గ్రామాల ప్రజలు రాకపోకల సౌకర్యం కల్పించే విధంగా గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. తద్వారా మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మెరుగుపడి జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రహదారిలో లేని గ్రామాలు లేకుండా ఉండాలన్నదే అందరి లక్ష్యమని స్పష్టం చేశారు . విద్యుత్ భారం పడకుండా బాబు జగజీవన్ రామ్ పథకం కింద 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గం లోని మెలియాపుట్టిలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత దాహార్తిని తీర్చేందుకు రూ.230 కోట్లతో హిరమండలం రిజర్వాయర్ నుండి ఇంటింటికి శుద్ధ జలాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమాంతర అభివృద్ధి, సంక్షేమం అందించి ప్రజల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.

## ఉత్సాహంగా రక్షా బంధన్ వేడుకలు



**హిరమండలం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. నాటి సాంప్రదాయాలను గౌరవిస్తూ మండల వ్యాప్తంగా శనివారం రాఖీ పౌర్ణమిని నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సోదరి మణులు తమ సోదరులకు రాఖీ కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచుకున్నారు. ఒకరికొకరు రక్షణగా ఉంటామనే భావన చాటారు. పెద్దవాళ్ళకే కాకుండా చిన్న పిల్లలతో కూడా రాఖీలు కట్టించి సోదరభావాన్ని చాటి చెప్పారు.

## ఘనంగా అమ్మవారి జన్మదిన వేడుకలు



**హిరమండలం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** న్యూ బ్యారేజి సెంటర్ వద్ద కొలువైన సంతోషి మాతా ఆలయంలో అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంధర్భంగా అమ్మవారికి సాముహిక కుంకుమార్చనలు భజనలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించి, తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రేమానురాగాలకు ప్రతిబింబంమే రక్షాబంధన్.



**పలాస, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ప్రేమానురాగాలకు ప్రతిబింబంమే రక్షాబంధన్ పండుగ ఉద్దేశ్యం అని పలాస మండలం రామకృష్ణా పురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వర రావు అన్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి విద్యా విహార్ లో శనివారం ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు సోదరభావానికి ప్రతీకగా రాఖీలు కట్టి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ అన్న చెల్లెలు ప్రేమానురాగాలుకు ప్రతిబింబమే రాఖీ పండుగ అని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థిని విద్యార్థులు అన్నాచెల్లిలుగా మేలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాళాసు శ్రీను, ఉపాధ్యాయులు అనుదీప్, దాలేటి సూర్యతేజ, లావణ్యకృష్ణ ప్రవీణ, వార్డెన్స్ మౌనికా, అనితా, చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెజిబివి అక్రమ బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలి

### ఎపిసిపై చర్య తీసుకోవాలి: యుటీయఫ్

**శ్రీకాకుళం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** జిల్లాలో పనిచేస్తున్న పొందూరు,గార,కంచిలి కెజిబివి లో పనిచేస్తున్న ప్రిన్సిపల్ లను కక్షపూరితంగా అక్రమంగా బదిలీ చేయడాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.కిషోర్ కుమార్,యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీరామ్మూర్తి తీవ్రంగా ఖండించారు. బదిలీలు నిలుపుదల చేయని పక్షంలో సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం ఎదుట పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏపీసి చిరుద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఏ విధమైన ప్రాథమిక విచారణ లేకుండా ఆరోపణలు ఉన్నాయని పేరుతో 100 కిలోమీటర్ల పైబడి బదిలీ చేయడం జిల్లా చరిత్రలో ఇదే ప్రథమమని, ఆరోపణలు ఉన్నాయని పేరుతో చర్యలు తీసుకోవడం సరికాదని, ఆయన వైఖరిలో మార్పురాని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టిలో పెడతామని, ఏపీసి పై వెంటనే చర్య తీసుకోవాలని యుటిఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.

## వెలమ సంక్షేమ సంఘానికి మా సహాయసహకారాలుంటాయి



**గార, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అంపోలు గ్రామం, జైలు రోడ్డు దారిలో వెలమ సంఘ నూతన భవనానికి శాసనసభ్యులు గొండు. శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని మతస్థులకు, కులస్తులకు, అన్ని సంఘాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సమాచారం తెలియగానే గతంలో ఒక లక్ష రూపాయలను అందించానని, అలాగే సత్యం కుమారుడు, వేణు ఐదు లక్షలను అందించిన విషయం గుర్తుచేశారు. త్వరత్వరిగణ భవనాన్ని నిర్మించాలని, అందుకు కావలసిన ఎటువంటి సహాయానికైనా ముందుంటానని తెలిపారు. ఇంకా అవసరమనుకుంటే కేంద్రమంత్రి కింజరాపు. రామ్ మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చన్నాయుడు చొరవతో, ప్రభుత్వం నుండి కూడా పూర్తి సహాయసహకారాలు అందించేలా చూస్తామని హామీనిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వెలమ సంఘ సభ్యుల బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్ష బృందం ప్రతినిధులు, టీడీపీ నాయకులు, మహిళానాయకులు, వెలమ సంక్షేమ సంఘ ప్రతినిధులు, గ్రామ ప్రజలు, శంకరన్న సైన్యం పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**కోటబొమ్మాళి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధివరం లాంటిదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ కార్యాలయంలో శనివారం18 మంది లబ్ధిదారులకు రూ. 23,44,463 చెక్కులను మంత్రి వర్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఇప్పటివరకు 81 మంది లబ్ధిదారులకు రూ, ఒక కోటి 30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందించడం జరిగిందని పేర్కొన్నారు, వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపు తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారం లోకి వచ్చినప్పటి నుంచి పేదలకు అన్ని విధాలా మేలు చేసేలా పని చేస్తున్నదన్నారు. వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి సహాయ నిధులుసైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 400 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరిగిందని అన్నారు,చెక్కలు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా మంత్రి వర్యులకు లబ్ధి దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనురాగ బంధాలను పెంపొందించేది రాఖీ పండుగ



**కోటబొమ్మాళి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రంలోని తెలుగింటి ఆడపడచులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు చెబుతూ, తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ స్త్రీ మూర్తులందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ ఇది. రక్షాబంధన్ సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని,జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకుంటారు. అలానే తన రక్తం పంచుకున్న సోదరుల జీవితాల్లో విజయాలను ఆకాంక్షిస్తారు. రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనం. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుంది. పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోంది. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుంది అని మంత్రి తెలిపారు.

## శిథిలావస్థలో జిపిఎస్ పాఠశాల భవనం..



**డుంబ్రిగుడ, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** మండలంలోని అరకు నేరేడు వలసలో గతంలో నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థలో చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవనం గోడలు ,రేకులు చేరడంతో ఎప్పుడు ఏ సమయంలో కూలిపోతయనే పరిస్థితులో ఉన్నాయి. ఆ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నారు. నిత్యం ఆ పాఠశాలలో విద్యార్థులు వెళ్లి చదువుకుంటున్నారు. గతంలో నిర్మించిన పాఠశాల పూర్తిగా శిథిలవస్థలో ఉండటంతో అదరపుగా వేరే పాఠశాల భవనం నిర్మించారు. అయితే ఆ పాఠశాల భవనం ఉన్నప్పటికీ గతంలో నిర్మించిన పాఠశాలలో తరగతి గదులలో విద్యార్థులక%శ్రీ% అందరికి ఒకే చోట విద్య బోధన చేయడంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ,పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు అంటున్నారు .తక్షణమే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని మరమ్మత్తు చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా కొత్తమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహిద్దాం



**కోటబొమ్మాళి, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నందున అత్యంత వైభవంగా నిర్వహిద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు , స్థానిక నాయకులతో వచ్చే నెల 23 తేదీ నుంచి 25 వరకు జరగనున్న ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఉత్సవాలు గతం కంటే ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలో మూడు దేవాలయాలకు రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. విశాఖపట్నం కనకమహాలక్ష్మి దేవాలయానికి ధీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సులువుగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంతంగా దర్శనానికి వెళ్ళే విధంగా క్యూలైన్లు, పార్కింగ్ కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలను పగడ్బందిగా నిర్వహించాలని సూచించారు. పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి సారించి వీల్కెనంత ఎక్కవ మంది కార్మికులను వినియోగించుకోవాలన్నారు. క్యూల్కెన్‌లో ఉన్న పెద్దలకు చిన్నారులకు నిత్యం మంచినీరు, పాలు అందేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడవ రోజు జంగిడితో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు కనుక ఆ సమయంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.ఉత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా శోభాయాత్రను నిర్వహిద్దామని అన్నారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మూడు రోజులు ఫైర్, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈనెల 17న కొత్తమ్మ తల్లి గాలిగోపురం ప్రారంభించనున్నట్లు తెలిపారు, అదేవిధంగా ఆలయానికి రంగులు, విద్యుత్ అలంకరణ వంటివి ఏర్పాటు చేయాలన్నారు, అందరి సమయంతో ఈ వేడుకను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ కె. శ్రీనివాసరావు, ఆలయ ఈవో రాధాక్రిష్ణ, దేశం నేతల్ను బోయిన గోవిందరాజుల్ను, బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు



**పద్మనాభం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కు పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో పలువురు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం రాఖీ పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుని ఇంటి వద్ద కలిసి పద్మనాభం మండలంలోని పార్టీ కిందిస్థాయి కార్యకర్తలు,గ్రామస్థాయి, మండల స్థాయి, నాయకులకు తమరు రక్షణగా ఉండాలంటూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పద్మనాభం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సిరిపరుపు భారతివెంకట్రావు, మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు,పార్టీ కార్యదర్శి గెద్ద అప్పలనాయుడు,విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల జూనియర్ మెడికో తమటపు ఇందుహాస,తదితరులు ఉన్నారు.

# సోదరుడికి రాఖీ కట్టిన రెడ్డి శాంతి



**పాతపట్నం, ఆగస్టు 9, మేజర్‌న్యూస్:** రాఖీ పౌర్ణమిలో సోదరుని ఈ రోజు పాలకొండ నందు రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తమ సోదరుడు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు రాఖీ కట్టి, ఆశీర్వదించారు. అనంతరం ఆయనకు మిఠాయిలు తినిపించి, రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సోదర సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీక అని పేర్కొన్నారు.